ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 843 ఉదయం ★★★ Telephone 4343

రుచికరమైన వంటలకు
మా బాలాజీ బ్రాండ్
మైదా. రవ్వ. అట్టా
ఎల్లప్పుడు వాడండి
దితాస్ కోస్టల్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేటు లిమిటెడ్,
నాజీపట్టి (గుంటూరుజిల్లా)
సమృద్ధులకు. ఎరువులకు శ్రేష్ఠమైన
గోధుమ. తవుడు దొరకును

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

నిరంతర శోభామయ తారుణ్యం,
తరగని తనూ సౌందర్య విభవం,
సుమంతా అక్టరీ ఓల్డ్ సోగంధం
కెమికల్స్, కలకత్తా-1
ఉత్పత్తి
జనరల్ ఏజెంట్లు :
టి. వి. సుబ్బారావు & సన్స్
టెలిఫోన్ : 4046. విజయవాడ - 1.
Svad-20

సంపుటి 12 :: సంచిక 11 | విజయవాడ, జులై 11, 1971 ఆదివారం | 10 పేజీలు :: 18 పైసలు

తూర్పు బెంగాల్ లో సమితి పరిశీలకులకు పాకిస్తాన్ సమ్మతి?

శాంతి పరిరక్షణకు ఈ చర్య దోహద కరమని రావల్పిండి వర్గాల భావన

రావల్పిండి, జులై 10—

తూర్పుబెంగాల్‌లో శాంతి పరిరక్షణ పర్యవేక్షణకు సమితి పరిశీలకులను వినియోగించే ప్రతిపాదనను పాకిస్తాన్ వ్యతిరేకించవలసిన అగత్యం లేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను ప్రెసిడెంట్ యాహ్యాఖాన్, ప్రెసిడెంట్ నిక్సన్ సలహాదారు హెన్రీ కిసింజర్ పరిశీలించే అవకాశం వుందని అంటున్నారు. హెన్రీ కిసింజర్ ఆరోగ్య "కారణాలవలన తన ప్రయాణాన్ని 24 గంటలు వాయిదా వేసుకొన్నారు.

తూర్పు బెంగాల్ వ్యవహారంలో అమెరికా మధ్యవర్తిగా వుండవచ్చునన్న స్థానిక వత్రికల ఊహాగానాన్ని అభిజ్ఞ వర్గాల వారు త్రోసిపుచ్చారు.

పాకిస్తాన్ తూర్పుభాగంపై సమితి పైనికులను వుంచడానికి పాకిస్తాన్ అంగీకరించదని, తూర్పు బెంగాల్ వ్యవహారం అంతరంగిక సమస్యగా భావించడమే ఇందుకు కారణమని అంటున్నారు.

అయితే తూర్పుబెంగాల్ పరిహద్దులో సమితి పరిశీలకులను వుంచడానికి పాకిస్తాన్ సమ్మతించవచ్చునని, ఈ చర్య భారత ఉపఖండంలో మరొక యుద్ధం వ్రజ్వరిల్లకుండా నివారించడానికి దోహదకరమని భావిస్తున్నారని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఆర్థిక సలహాదారు మీర్జా ముజఫర్ అహమ్మద్‌తో కిసింజర్ సహచరుడు హెరాల్డ్ సాండర్స్ చర్చలు జరిపారు.

తూర్పు బెంగాల్ అర్థిక అవసరాలను గురించి ఉభయులు చర్చించారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, శరణార్థుల సమస్యలను గురించి చర్చించినదని తెలుస్తున్నది.

కేరళ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కొత్త కాంగ్రెసు నేతాదళ్ బోర్డు చెయిర్మన్‌గా శ్రీ ఎం. ఎం. జాకబ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కొచ్చిన్ వార్త.

రాజస్థాన్ మంత్రివర్గ విస్తరణ

వచ్చేనెలలో సంభవమట

జైపూర్, జులై 10— నెలరోజుల తరువాత కొంతమంది ఇన మంత్రులను నియమించవచ్చునని రాజస్థాన్ ముఖ్యమంత్రి బర్కతుల్లాఖాన్ వేడుక్కడ చెప్పారు.

రాజస్థాన్ కొత్త మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా తొమ్మిదిమంది క్యాబినెట్ మంత్రులు వున్నారు.

శ్రీ సుఖాడియాకు వీడ్కోలు

ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగిన శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తన స్వస్థలమైన ఉదయపూర్ వెడుతున్న సందర్భంలో గత రాత్రి ఆయనకు జైపూర్ రైల్వే స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు చెప్పారు.

ఆయనకు వీడ్కోలు చెప్పిన వారిలో కొత్త ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్. ఇతరమంత్రులు. మాజీమంత్రులు వున్నారు.

కేరళ పి.ఎస్.పి.కి కార్యవర్గం ఆదేశం

తమకు పాక్షిక విజయమని రాష్ట్రనాయకుని ప్రకటన

కొచ్చిన్, జులై 10 — ఐక్యసంఘటన ప్రభుత్వంనుంచి, ప్రధానమంత్రి వైదొలగి తమటపించి మాత్రమే ప్రభుత్వాన్ని సమర్థించవలసిందంటూ తమ జాతీయ కార్యవర్గం ఆదేశం ఇవ్వడం రాష్ట్ర పార్టీకి "పాక్షిక విజయం" అని కేరళ పి. ఎస్. పి. చైర్మన్ శ్రీ అట్టింగల్ గోపాలపిళ్లై అన్నారు.

తమ కార్యక్రమాన్ని జాతీయ నాయకులు వగం వరకు ఆమోదించినట్టేనని కూడా ఆయన అన్నారు.

మంత్రివర్గంలో కొత్త కాంగ్రెసు చేరబోదట

న్యూఢిల్లీ, జులై 10 — కనీసం తాత్కాలికంగానైనా అధికార కాంగ్రెసుకు కేరళ మంత్రి వర్గంలో చేరే తలంపు లేదు.

ప్రంట్ నుంచి వైదొలగవలసిందిగా పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం రాష్ట్ర శాఖకు ఆదేశించినందువల్ల కేరళ మంత్రివర్గానికి తన్నివహించే ఏమీలేదని కూడా అభిప్రాయపడుతున్నది.

ఈ విషయాన్ని అధికార కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ విన్న తెలియజేశారు2

జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల

సోమవారంనాడుకొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చర్చ

న్యూఢిల్లీ, జులై 10—కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం వచ్చే సోమవారంనాడు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, మంత్రులు, ఉన్నత పదవులలో వున్న ఇతరుల "విలాస జీవితం" గురించి చర్చిస్తారు.

బడ్జెట్ ప్రతిపాదించినప్పటినుంచి ధరలు వివరీతంగా పెరిగినవని, ఈ బడ్జెట్‌వల్ల ధరల పెరుగుదల నామ మాత్రంగానే వుండగలదని మంత్రి ఇచ్చిన హామీలలో వాస్తవం లేదని స్పష్టమైనట్టు కొత్త కాంగ్రెసు సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

60 లక్షల మందికిపైగా కాందిశీకులు ఇండియా రావడంకూడా ధరల పెరుగుదలకు కారణమని అనుకుంటున్నారు. పరిస్థితి చేయిదాటకముందే ప్రభుత్వం తగుచర్యలు గైకొనాలని కూడా వారు భావిస్తున్నారు.

బంగ్లా గుర్తింపు ఉద్యమంలో పాతకాంగ్రెసు పాల్గొనదట

కొట్టాయం, జులై 10—బంగ్లాదేశ్ గుర్తింపునుకోరుతూ ఏ పార్టీ ప్రారంభించే ఆందోళనలోనైనా పాల్గొనడానికి తమ పార్టీ ఆసక్తిచూపడంలేదని ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ నిన్న ఇక్కడ ప్రకటించారు.

జనసంఘం తలపెట్టిన ఆందోళనగురించి విలేకరులు అడుగగా, బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి ప్రభుత్వంపై ప్రజాభిప్రాయం పెరిగేలాన్న విధానంతో ప్రతిపక్ష కాంగ్రెసు విశ్వసిస్తున్నదని ఆయనచెప్పారు.

ఇంగ్లీషు, సంస్కృత భాషల అభివృద్ధికి కృషి

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, జులై 10—

ఇంగ్లీషు, సంస్కృతం అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నివేదికలో పేర్కొన్నారు.

ఈ రెండు భాషలు దేశ గత చరిత్రతో ముడిపడి వున్నాయని, అదేవిధంగా భవిష్యత్తుకు కూడా అవసరమని 1970-71 విద్యా మంత్రిత్వ శాఖ నివేదికలో పేర్కొన్నారు.

భాషల అభివృద్ధిలో రాజ్యాంగంలో పొందుపరచిన నిబంధనల ప్రకారం కృషిజరగగలదని ఆ నివేదికలో వివరించారు.

1968 లో పార్లమెంటు ఆమోదించిన తీర్మానం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ విద్యా విధానం, భాషల అభివృద్ధికి మార్గదర్శకంగా వుండగలదని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

హిందీకోపాటు 14 భారతీయ భాషల అభివృద్ధికి కూడా కృషి కొనసాగించాలని పార్లమెంటు తీర్మానంలో పేర్కొన్నారు.

భాషల అభివృద్ధికి మైసూరు, భువనేశ్వర్, పూనా, పాటియాలా ప్రాంతీయ కేంద్రాలను స్థాపించారు. ఉపాధ్యాయులను ఇతర భాషల బోధనను ఈ కేంద్రాలను స్థాపించు చోటలో అన్ని పాఠశాలలలో త్రిభాషా పథకం అమలుకు ఈ కేంద్రం సహాయపడగలదు.

గిరిజన భాషల అధ్యయనానికి కూడా గణనీయమైన కృషి జరిగింది.

హిందీ భాష మాతృ భాష కాని ప్రాంతాలలో హిందీ భాష బోధనా భాషగా గల కళాశాల స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వబడుతుంది.

భారతీయ భాషలలో పాఠ్య గ్రంథాల ప్రచురణకు గణనీయమైన కృషి జరిగింది.

"సోషలిజం మినహా ప్రత్యామ్నాయం లేదు"

కంవారికి, పేదవారికి మధ్య అంతరాన్ని పూడ్చుటకు సోషలిస్టు సమాజం ఏర్పడడం మినహా దేనికి మరొక ప్రత్యామ్నాయం లేదని శ్రీ నరసారెడ్డి అన్నారు.

రాజకీయ స్వాతంత్ర్యం కోసమే గాక, స్వార్థపర వర్గాలనుంచి కూడా స్వేచ్ఛ పొందాలని గాంధీజీ ప్రజలకు ఉద్బోధించారని శ్రీ నరసారెడ్డి గుర్తుచేశారు.

గోడి వర్గాలు కల్పిస్తున్న ప్రతిబంధాల మూలంగా అంత అభివృద్ధి సాధించవలసిన పని అయిన పేర్కొన్నారు.

ఏనిమిదిమంది గిరిజనోద్యోగులకు మరణ శిక్ష

ఢాకా, జులై 10— రక్షణ శాఖ మాజీ ప్రధానాధికారి జనరల్ టిక్కా ఖాన్ తో సహా ఏనిమిదిమంది గిరిజన ఉద్యోగులకు మరణశిక్ష విధించినట్టు కొనాక్రి రేడియో తెలియజేసింది.

ప్రెసిడెంట్ నిక్సన్ సలహాదారు డాక్టర్ హెన్రీ ఎ. కిసింగర్ న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరాగాంధీతో చర్చలు జరిపినప్పటి చిత్రం. అమెరికా రాయబారి కీటింగ్‌ను కూడా ఫొటోలో చూడవచ్చు

ఆసియాపై గరిష్ఠ పరిమితి విధింపుకు రాజ్యాంగ సవరణ: హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ ఎం. పి. విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 10—

సోషలిజం సాధనకు ఆస్తిపై గరిష్ఠ పరిమితి అవసరమని, ఇందుకుగాను రాజ్యాంగాన్ని సవరించాలని పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత కాంగ్రెస్ "సోషలిస్టు ఫోరం" కన్వీనర్ శ్రీ ఆర్. కె. సిన్హా నేడు కోరారు.

హైదరాబాద్ నగర కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం సదస్సులో మాట్లాడుతూ శ్రీ సిన్హా ఈ విజ్ఞప్తి చేశారు.

తమ ఉద్దేశం ఆస్తిహక్కును తొలగించాలని కాదని, సాంఘిక న్యాయసాధనకు సమాన సంపదేశై ఆస్తిపై గరిష్ఠ పరిమితి విధించమని కోరుతున్నామని ఆయన చెప్పారు.

మత కొట్లాటలు చెలరేగినప్పుడు, దేశ విభజన జరగనున్న కల్లోల పరిస్థితులలో రాజ్యాంగ నిర్ణయసభ సమావేశమైనదని, ఈ సభ ఆస్తిపరుల ప్రతినిధులతో నిండి వున్నదని శ్రీ సిన్హా గుర్తు చేశారు.

ఇప్పుడు దేశ అవసరాలు మారాయని, ఇప్పుడు సోషలిస్టు సమాజం ఏర్పాటుకు ఇచ్చిన హామీలను అమలుపరచే ప్రారంభ ప్రయత్నంలో కొత్త కాంగ్రెస్ వున్నదని శ్రీ సిన్హా చెప్పారు.

యువకులకు సలహా

నక్సల్‌బరి ఉద్యమంతో సహా అతివాద సిద్ధాంతాలు లక్షింటిని ప్రజలు, ముఖ్యంగా యువకులు విన్నవాడాని శ్రీ సిన్హా కోరారు. "కాంగ్రెస్ మార్గం"ద్వారా సోషలిస్టు సమాజం నిర్మించడానికి ప్రయత్నించాలని కోరారు.

సదస్సును ప్రారంభించిన ప్రదేశ్ కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ, సోషలిస్టు విధానాన్ని, కార్యక్రమాలను అమలుపరచేటట్టు ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసిందిగా యువకులను కోరారు.

జాతీయాదాయం పెరిగినా, దాని ఫలితాలు సామాన్య మానవునికి దక్కడంలేదని, దుష్ట శక్తులవల్లనే ఈ పని జరుగుతున్నదని ఆయన అన్నారు.

సంవత్సరాంతానికి పదవీ విరమణ

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పునరుద్ఘాటన

న్యూయార్క్, జులై 10—

ఈ సంవత్సరాంతానికి పదవినుంచి విరమించాలన్న తన నిర్ణయం తిరుగులేనిదని సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ చెప్పారు.

సమితి కొత్త ప్రధాన కార్యదర్శి నియామకం గురించి చర్చలకు రష్యా, ఫ్రాన్సులు విముఖంగా వున్నవని ఉ థాంట్ ఆ పదవిలో కొనసాగాలని అడేలాలు అభిలషిస్తున్నవని అంటుకు ఉ థాంట్‌కు ఒప్పందపచ్చునని కూడా అడేలాలు ఆశిస్తున్నవని విలేకరులు ఉ థాంట్‌తో చెప్పగా "వారికి నా పై బరి తెలుసు. డిసెంబర్ 31 వ తేదీన పదవి విరమణ చేయాలన్న నా నిర్ణయం తిరుగు లేనిది" అని ఉ థాంట్ సమాధానం చెప్పారు.

కొలంబియాలో వరద బీభత్సం

మూడువందల మంది మృతి

బొగోటా, జులై 10— కొలంబియాలో ఆకు నదులకు వరదలు సంభవించడం వల్ల 300 మందికి పైగా మరణించినట్టు వార్తలు అందాయి.

ఈ వరదల ఫలితంగా వరదకు గురియైన ప్రాంతాలలో అత్యయిక స్థితి ప్రకటించారు.

వర్షపాతి ప్రమాదకరంగా వున్నదని, ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది. వరద బాధితులకు సహాయ కార్యక్రమాలకు స్థానిక అధికారులకు సంపారు.

వైదుతి ప్రాంతంలోని ఫ్యూర్టో అనిస్ పట్టణంలోనే వందమందికి పైగా మరణించారు.

నైఋతి ప్రాంతంలోని మరొకపట్టణం కాక్వెట్టలో దాదాపు 100 మంది రైతులు మరణించారు.

ఐరిష్ ప్రతినిధివర్గం

బంగ్లాదేశ్ సమస్య పరిశీలనకు ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జులై 10— బంగ్లాదేశ్ సమస్యను అధ్యయనం చేయడానికి ఇద్దరు సభ్యులు గల పారిస్ ప్రతినిధి వర్గం నిన్న ఇక్కడకు వచ్చింది.

ఈ ప్రతినిధి వర్గంలో పర్ అంబోని ఫ్రాన్సిస్ ఎస్మాండు డాక్టర్ విలియమ్‌లో భాగమై వున్నారు. ఉభయులు ఐరిష్ పార్లమెంటు సభ్యులు.

వచ్చే సోమవారంనాడు వారు కేంద్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్‌ను కలుసు కొంటారు.

కనకవీడు హత్య కేసులో 8 మందికి మరణశిక్ష

కర్నూలు సెషన్స్ జడ్జి తీర్పు

కర్నూలు, జులై 10— ముగ్గురు గిరిజనులను హత్య చేశారన్న నేరారోపణపై కనకవీడు గ్రామానికి చెందిన బోయవెంకటేశ్వర్లుతో సహా 8 మంది కర్నూలు సెషన్స్ జడ్జి శ్రీ టి. నరసింగరావు నిన్న మరణశిక్ష విధించారు.

గత జులై నెలలో ఈ ఎనిమిదిమంది నిందితులు గ్రామ శివారులో దుబ్బన్న, అతని ఇద్దరి కుమారులను హత్యచేసినట్టు ప్రాసిక్యూషన్ ఆరోపించింది. అంతకు ముందు జరిగిన ఒక హత్య కేసులో మరి ఒక గిరిజనుడిని వీరు సమర్థించడం ఈ హత్యకు కారణమని ప్రాసిక్యూషన్ వాదన.

శ్రీ మనూభాయి పటేల్

న్యూఢిల్లీ, జులై 10— పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాటిల్ అనే మేనల్లుడు శ్రీ మనూభాయిపటేల్‌ను ఎ.ఐ.సి.సి. కార్యదర్శిగా నియమించారు.

బీహార్ పి. ఎస్. పి. అసెంబ్లీ పక్షం నాయకుని ఎన్నిక

పాట్నా, జులై 10— బీహార్ పి.ఎస్.పి. శాసనసభా పక్షం నాయకునిగా శ్రీ కామదేవ్ ప్రసాద్ సింగ్ నేడు ఎన్నికైనారు.

సమావేశానికి 12 మంది శాసన సభ్యులలో ఎనిమిదిమంది హాజరైనారు.

అధికార ప్రోగ్రెసివ్ విధాయక్‌దళ్ సమన్వయ సంఘంలో కొనసాగవలసిందిగా కూడా సమావేశం శ్రీ సింగ్‌ను కోరింది.

నాటార్ తీరంలో పంతెపైనుంచి ఒక బస్సు నదిలో పడడంవల్ల దర్భాన్. 19 మంది ప్రయాణీకులు మరణించినట్టు వార్త

గృహ నిర్మాణ పథకాలకు 256 కోట్ల రూపాయలు

1970-71 సంవత్సరంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం

న్యూఢిల్లీ, జులై 10—

వివిధ గృహనిర్మాణ పథకాలకింద సుమారు 5,30,600 ఇళ్ళు నిర్మించడానికి గత డిసెంబర్‌వరకు రాష్ట్రాలకు మొత్తం సుమారు 256 కోట్ల రూపాయలు కేంద్రం సహాయం చేసినట్టు గృహ నిర్మాణాల మంత్రిత్వ శాఖ 1970-71 సంవత్సరపు వార్షిక నివేదికలో తెలియజేసింది.

ఆ సంవత్సరంలో పూర్తిచేసిన లేక పూర్తిచేయవలసిన ముఖ్యమైన పనులలో హైదరాబాద్ సమీపంలో బేగంపేటవద్ద కొత్త టెర్మినల్ బిల్డింగ్‌నిర్మాణం. తిరుపతివద్ద విమానాశ్రయం కూడా ఉన్నాయి.

నిర్మాణానికి అనుమతించిన గృహాలలో సుమారు 3,95,200 గృహాల నిర్మాణం పూర్తిఅయినట్టు ఆ నివేదికలో తెలియజేశారు.

తక్కువ, మధ్యరకం ఆదాయంగల వారికి నివాస గృహాలు నిర్మించడానికి రెండు వందల కోట్ల రూపాయల పెట్టుబడితో గృహాలు, పట్టణ అభివృద్ధి ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటు చేయడం ఆ నివేదికలో తెలియజేసిన ముఖ్యమైనవాటిలో ఒకటి.

కొన్ని గృహనిర్మాణ పథకాల అమలుకు ఋణాలు ఇస్తున్న జీవిత బీమాసంస్థ, ఇంతవరకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు, ఢిల్లీ అభివృద్ధి సంఘానికి సహా, సుమారు 142 కోట్ల రూపాయల ఋణ సౌకర్యం కలిగించింది.

1970 సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి నవంబర్ 30 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి వచ్చిన 288 64 లక్షల రూపాయలు వ్యయం అయ్యే 1.685 దరఖాస్తులను మంజూరు చేసింది.

ఆ సంవత్సరంలో 5800 ఇళ్ళు నిర్మించాలన్నది ఢిల్లీ అభివృద్ధి సంస్థ లక్ష్యం. వీటిలో జనతా గ్రూపుకింద 425, తక్కువ ఆదాయం గలవారికి 3095 ఇళ్ళు. మధ్యరకం ఆదాయం గలవారికి 2276 ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.

గృహనిర్మాణ పథకాల కింద ఈ సంస్థకు జీవిత బీమా సంస్థ కోటి రూపాయలు అప్పుగా ఇచ్చింది. ఇవిగాక కోటి రూపాయల విలువగల బాండ్లు విడుదలకు ఆ సంస్థకు ప్రభుత్వం అనుమతించింది. కల్కాజీ సమీపంలో తూర్పు పాకిస్తాన్ శరణార్థులకు ఇళ్ళు నిర్మించడానికి ఆ సంస్థకు ఒక కోటి రూపాయలు అప్పుగా ఇవ్వడానికి జీవిత బీమా సంస్థ అంగీకరించింది.

కేంద్ర పబ్లిక్ పనుల శాఖ ప్రస్తుత సంవత్సరంలో సుమారు 75 కోట్ల రూపాయలు వ్యయం చేస్తుందని అంచనా వేస్తున్నారు. 1969-70 సంవత్సరంలో 60.84 కోట్ల రూపాయలు వ్యయం చేసింది.

కేరళ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టాన్ని అమలు పరచడంలో చాల మంది కొడిగా వ్యవహరిస్తున్నట్టు మాజీ సి. పి. ఐ. మంత్రి శ్రీ కె. టి. జాకబ్ విమర్శించారు.

ఇద్దరు భారత జాతీయుల బలి

కూచ్ బిహార్ ప్రాంతంపై పాక్ సైన్యం కాల్పులలో

కలకత్తా, జులై 10— పాకిస్తానీ సేనలు నిన్న సాయంత్రం రంగపూర్ వైపునుంచి భారత భూభాగంలోకి గుళ్ళ వర్షం కురిపించిన ఫలితంగా కూచ్‌బిహార్ జిల్లాలోని సితాకుచి, పూర్‌బారీలవద్ద ఇద్దరు భారతీయులు చనిపోయారు. మరి ఎనిమిదిమంది గాయపడారు.

భారత సరిహద్దు భద్రతాదళాలు ఎదురు కాల్పులు సాగించాయి. దానితో పాకిస్తానీ తుపాకులు సద్దుమణిగాయి.

కావేరీజలాల సమస్య

ట్రిబ్యునల్‌కు నివేదించే అవకాశం లేకపోలేదట

న్యూఢిల్లీ, జులై 10— తమిళనాడు మైసూర్ రాష్ట్రాల మధ్య కావేరీ నదీజలాల పంపకంపై ఏర్పడిన సమస్యను ట్రిబ్యునల్‌కు నివేదించే అవకాశాలను కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు త్రోసిపుచ్చలేదు. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన పంగళవారం లోక్‌సభలో ప్రకటిస్తారు.

నదీజలాల సమస్యపై మంగళవారంనాడు కనీసం ఒక సారైనా తీర్మానంపై చర్చ జరుపుతుంది.



1971 జూలై 11 ఆదివారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర ఆషాఢ బహుళ తదియ
తదియ: ఉ॥ 10–04 ధనిష్ఠ రా॥ 7–57
వర్జ్యం: రా॥ 2–40 నుంచి 4–10 వరకు

1971 జూలై 12 సోమవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర ఆషాఢ బహుళ తదియ
తదియ: ఉ॥ 7–39 సంగమ. తె॥ 5–12 తరువాత చవితి: సా॥ 6–19
వర్జ్యం: రా॥ 12–16 నుంచి 1–45 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మాట తప్పిన అమెరికా

అమెరికన్ విధానం "చెప్పేదొకటి, చేసే దొకటి"గా వున్నదని ఇంతవరకు మనం అనుకుంటున్నాము. ఇది పొరపాటు అభిప్రాయ మని క్రమంగా వెల్లడి అవుతున్నది.

అమెరికా చేస్తున్నదని ఒకటే. కాని, దాన్ని గురించి ఒక రకంగాకాదు, పటురకాలుగా చెబుతున్నది. కావాలని గందరగోళం సృష్టిస్తున్నట్టు అవిపిస్తున్నది.

మార్చి 25 వ తేదీన తూర్పు బెంగాల్ ప్రజల హత్యాకాండను పాకిస్తాన్ ప్రభుత్వం ప్రారంభించిన నాటినుంచి పాకిస్తాన్‌కు తాను ఆయుధాల సప్లయి నిలిపి వేసినట్టు అమెరికా ప్రభుత్వం మొదట ప్రకటించింది. ఈ ప్రకటనను ఇండియా సహజంగానే విశ్వసించింది.

కాని, ఇది అబద్ధమని, పాకిస్తాన్‌కు రెండు నౌకలలో అమెరికన్ ఆయుధ సామగ్రి వెడుతున్నదని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక గతమాసంలో బయటపెట్టింది. దీనికి ఇండియా ఆక్షేపణ తెలుపగా అది ఏ విధంగా జరిగిందో తమకు తెలియదని, ఆ నౌకలలో ఆయుధాలే వున్నాయో, మరేమి వున్నాయో కూడా తమకు తెలియదని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

ఆ తర్వాత ఆ ఆయుధాలు మార్చి 25వ తేదీకి ముందే లైసెన్సు పొందినట్టివని, అందువల్ల వాటికి ఆంక్షలు వర్తించవని అమెరికా తెలియజేసింది. మరికొన్నాళ్ళకు విదేశాంగ శాఖకు తెలియకుండా రక్షణశాఖ ఆయుధాల సరఫరాను అనుమతించిందని మరొక వివరణ వెలువడింది.

ఈ వివరణకు విరుద్ధంగా మొన్న అమెరికన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు మరొక ప్రకటన చేశారు. అమెరికన్ విదేశాంగశాఖ కస్టమ్సు అధికారులకు టెలిఫోనులో ఒక ఉత్తర్వును ఇచ్చివుంటే పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా ఆగిపోయి వుండేదట ఇప్పటికీ ఆ విధంగా ఉత్తర్వు చేయడానికి అవకాశం వున్నదట. కాని, అట్టి ఉత్తర్వు చేయాలనే ఆలోచన ఏదీలేదట.

ఇన్నిరకాల వివరణలలో దేన్ని నమ్మాలి? ఇప్పుడు పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాల సరఫరాపై నిషేధం వున్నదా, లేదా? నిషేధం వుంటే దాన్ని ఉల్లంఘించడం జరిగిందా, లేదా? దానికి బాధ్యత విదేశాంగశాఖదా, రక్షణ శాఖదా? ఒక శాఖ మరొకశాఖ పైకి బాధ్యతను త్రోసివేస్తున్నప్పటికి మొత్తం బాధ్యతను అమెరికా ప్రభుత్వం వహించవలసిరాదా? ఈ ప్రశ్నలకు అమెరికానుంచి వెలువడుతున్న రకరకాల వివరణలు సరియైన సమాధానాలివ్వడంలేదు.

ఇక అమెరికానుంచి పాకిస్తాన్‌కు అందుతున్న ఆయుధాల విలువపై కూడా రకరకాల అంచనాలు విన్పిస్తున్నవి. ఒకరు కోటి డాలర్లు అని, మరొకరు కోటిన్నర డాలర్లుఅని, వేరొకరు రెండు కోట్ల డాలర్లు అని చెబుతుండగా, మొన్న డెమొక్రాటిక్ సెనెటర్ ఫ్రాంక్ చర్చ్ వెల్లడించినదాన్ని బట్టి ప్రస్తుతం మూడున్నర కోట్ల డాలర్ల ఆయుధ సహాయం పాకిస్తాన్‌కు సరఫరా అవుతున్నట్టు తెలుస్తున్నది. ఇంతకి ఈ సహాయం మార్చి 25వ తేదీకిముందే ఇచ్చిన లైసెన్సు ప్రకారం జరుగుతున్నదో, ఆ తర్వాత చేసిన నిర్ణయం ప్రకారం జరుగుతున్నదో కూడా అనుమానంలో పడింది.

మొత్తంపై అమెరికన్ ఆయుధాల సరఫరాకు సంబంధించిన ప్రతిఅంశం సందిగ్ధంగానే వున్నది. ఈ విధమైన గందరగోళాన్ని అమెరికా ప్రభుత్వం బుద్ధిపూర్వకంగానే సృష్టిస్తున్నట్టయితే, దాని ఉద్దేశం నెరవేరిందనే చెప్పవచ్చు. ఇక అమెరికానుంచి సరియైన, సంతృప్తికరమైన సమాధానం రాగలదని ఆశించడం అనవసరమని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నదట.

ఏమైనా ఈ మొత్తం గొడవలో అమెరికా ప్రభుత్వం తన మాటను అస్యులు నమ్మదానికి వీలులేని పరిస్థితిని తానే కొనితెచ్చుకున్నది. అగ్రరాజ్యమైన అమెరికా ఇంత డొంక తిరుగుడుగా వ్యవహరించవల్సిన అవసరం ఏమున్నదో [illegible] లేదు. పాకిస్తాన్ [illegible] దలచుకుంటే [illegible] హాయాన్ని [illegible] చెప్పి [illegible] పరస్పర [illegible] ఇవ్వడం దేనికి?

ప్రభుత్వ ఆఫీసులలో 'రెడ్‌టేపిజం'

తొలగింపుకు కలెక్టర్లకు రాష్ట్ర గవర్నరు హితవు

హైదరాబాద్, జూలై 10— ప్రభుత్వ ఆఫీసులెప్పుడు మందకొడిగా పడివుంటాయని, అత్యవసరపరిస్థితులలో వీనా పైల్సు కదలవని ప్రజలు అనుకొంటు వుంటారని. కనుక ముఖ్యంగా రెడ్‌టేపిజాన్ని తొలగించడానికి చొరవ తీసికొవలెనని విన్న ఇక్కడ జిల్లాకలెక్టర్లకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ బండూభాయి దేశాయి హితవు పలికారు.

రాష్ట్రంలో తుఫానుల సమయాలలో జిల్లా కలెక్టర్లు, ఉద్యోగులు వల్సిన సేవలను గవర్నరు కొనియాడారు. కొన్ని విషయాలలో శాంతి-భద్రత- పరిరక్షణ విషయంలో అధికారులు చూపిన చొరవను కూడా గవర్నరు ప్రశంసించారు.

ఆదర్శ ప్రజాస్వామ్య సంక్షేమ రాజ్య స్థాపనకు మనం అంకితమై వున్నామని, ఈ మహత్తరమైన ఆశయం క్రియాత్మకం కావడానికి కలెక్టర్లు దోహదంకావలెనని, ఉత్తములైన సేవాసారథులలుగా కలెక్టర్లు భాసించవలెనని శ్రీ బండూభాయి దేశాయి అభిభాషించారు.

అధికారాన్ని చెలాయించే సందర్భాలలో తాము పేదప్రజలు పేద అనేభావాన్ని పొసగనీయరాదని, ప్రజాభివృద్ధి కార్యక్రమాలలో ప్రగతి సాధనకు ప్రజలను కదలించడం కూడా తమకర్తవ్యంగా కలెక్టర్లు భావించుకోవలెనని, పరిపాలనా వ్యవస్థలో తాము కీలకమైన స్థానాలలో వున్న వినయాన్ని కలెక్టర్లు విస్మరించరాదని ప్రభుత్వం ప్రతిదిగా కలెక్టర్లు బాధ్యత చాలా గురుతరమయినదని, వివిధ శాఖలమధ్య సమన్వయాన్ని సాధించి ఉత్తమ ఫలితాలను సాధించవలెనని గవర్నరు శ్రీ బండూభాయి దేశాయి వక్కాణించారు.

1972 ఫిబ్రవరి ప్రథమార్థంలో అసెంబ్లీ ఎన్నికలు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జూలై 10— శాసనసభ ఎన్నికలు 1972 ఫిబ్రవరి మొదటి వారంలోగాని, రెండవ వారంలోగాని జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విన్న ఇక్కడ ప్రకటించారు.

ఓటర్లజాబితాలో కొత్తవారిని చేర్చిండడం జరుగుతున్నదని అన్నారు

పెట్రోల్, సహజ వాయు కమిషన్ పునర్వ్యవస్థీకరణ

కేంద్రప్రభుత్వం త్వరలో సంఘాన్ని నియమించవచ్చునట

న్యూఢిల్లీ, జూలై 10 — పెట్రోల్, సహజవాయు కమిషన్ పునర్వ్యవస్థీకరణను గురించి సూచనలు చేయడానికి మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె.డి. మాలవియా అధ్యక్షతన త్వరలో ఒక సంఘాన్ని నియమించవచ్చు.

పెట్రోల్ సహజవాయు కమిషన్ నిర్వహణలో మౌలికమైన మార్పులు సూచించడానికి ఈ సంఘాన్ని నియమించ సంకల్పించినట్టు తెలియవచ్చింది.

కేరళలో పీచు పరిశ్రమ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జూలై 10— సమగ్ర పథకం ప్రకారం కేరళలో పీచు పరిశ్రమను త్వరలో పునర్వ్యవస్థీకరించడం జరగగలదు.

ఈ పేరుకు నిన్న ఇక్కడ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం అంగీకారం కుదిరింది.

కేరళలో పీచుపరిశ్రమ అభివృద్ధికి జాతీయంచేసిన బ్యాంకులనుంచి 1 31 కోట్ల రూపాయలు సమకూర్చుతారు.

కొచ్చిన్ విమానాశ్రయ విస్తరణకు ఇబ్బంది

న్యూఢిల్లీ, జూలై 20 — కొచ్చిన్ విమానాశ్రయం రన్‌వేను విస్తరించేయడానికి రక్షణ మంత్రిత్వశాఖకు అభ్యంతరం ఏమీ లేకపోయిన పెద్ద ఇబ్బందులు చాలా వున్నందువల్ల అది సాధ్యంకాదని నేడు పార్లమెంటులో అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

సోషలిస్టు పార్టీల విలీనీకరణ పూర్వాపరాలు

నేడు దేశంలోవున్న వరిస్థితులలో పి ఎస్. పి., ఎస్. ఎస్. పి.ల విలీనీకరణ నిర్ణయానికి [illegible]లాంటి రాజకీయ ప్రాధాన్యంలేదని చెప్పవచ్చు. ఈ రెండు పార్టీలలో దేనికీ ప్రజాబలం లేదు. పార్టీలలో దేనికి ఏ రాష్ట్రంలోను తగినంత బలం లేదని చెప్పలేము. మొన్న జరిగిన లోకసభ ఎన్నికలలో పి. ఎస్ పి. కి రెండు స్థానాలు లభించగా, ఎస్. ఎస్. పి. కి మూడు వచ్చాయి. ఈ, రెండు పార్టీలలో పి ఎస్. పి. అధికాంశ వ్యవహరిస్తుందని. బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ప్రతీతి. అయితే మొన్న ఎన్నికలలో దానికి వచ్చాలుగు లక్షల ఓట్లు రాగా, ఎస్.ఎస్.పి. కి మూడ్నాలుగు లక్షల 55 వేల ఓట్లు రావడం గమనార్హం. మొన్నటి లోకసభ ఎన్నికలలో 151 మిలియన్ ఓట్లలో ఈ రెండు పార్టీలకు కలిపి 3.4 శాతం ఓటు వచ్చాయి. హిందీ అనుకూల ఆందోళనవల్ల ఎస్. ఎస్. పి.కి బీహార్ యు పి, లలో కొంతవరకు బలం వున్నదని అంగీకరించాలి. పి.ఎస్. పి. ఇతరంగా విస్తృతమైన ప్రాంతంలో వున్నది. ఒరిస్సా, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో అది కొంతవరకు వుంది కాని. ఆయా ప్రాంతాలలో ఈ పార్టీ కంటె ఈ పార్టీ నాయకులకే హెచ్చు ప్రాధాన్యం.

1967 ఎన్నికలలో ఈ రెండు పార్టీలు కాంగ్రెసు వ్యతిరేకమైన ఓట్లను బాగా సంపాదించగలిగాయి. అందువల్ల లోకసభలో అవి కొంతవరకు స్థానాలను సంపాదించగలిగాయి. కాని, ఇది మూన్నాళ్ల ముచ్చటే అయింది. శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన అధికార కాంగ్రెసు బలీయంగా తయారయ్యేటప్పటికి, ఈ పార్టీలన్నీ యథాపూర్వ స్థానానికి వెళ్ళిపోయాయి. కొన్ని బాగా దెబ్బతిన్నాయికూడా.

కిందటి ఎన్నికలలో ఈ రెండు పార్టీలు దెబ్బతినడంవల్లను, విడిగా వున్నందువల్ల ఇక తమకు భవిష్యత్తులేదని ఉభయ పక్షాల నాయకులు గుర్తించి సందువల్లను ఈరెండు పార్టీలు విలీనం కావాలన్న ప్రతిపాదన వచ్చింది.

భవిష్యత్తు ఏమిటి?

ఈ రెండు కలిస్తే వాటికి భవిష్యత్తు వున్నదా? ఇటీవల ఈ పార్టీల నాయకులు జారీచేసిన సంయుక్త ప్రకటన ఈ రెండు పార్టీల నాయకుల మనస్సులో నిజంగా ఎమివున్నదీ వ్యక్తం చేయడంలేదు. వీరు ఇందులో దేశంలోని ఇతర రాజకీయ ఎజెండాన్నింటిని కలపివేశారు. "విభిన్న ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు గల శక్తుల కలయికగా తిరిగి కాంగ్రెసుకు ఈ ఎన్నికలు గుణాధిపత్యాన్ని సంపాదించి పెటినవని వీరుతమ ప్రకటనలో తెలియచేశారు,మనరాజకీయ రంగాన్ని సమూలంగా మార్చవలసిన అవసరాన్ని పాలకాంగ్రెసు గుర్తించడంలేదట; జనసంఘం మతతత్వ రాజకీయాలనే కొనసాగిస్తున్నదట; స్వతంత్రపార్టీ ఇప్పటికీ అభివృద్ధి విరోధకశక్తులకే ప్రాతినిధ్యం వహిస్తున్నదట; రాష్ట్రాన్యాయత్వాలలో విశ్వాసం వున్న మార్క్సిస్టుపార్టీ మన ప్రజాస్వామిక జీవిత విధానానికి ప్రమాదకరంగా వున్నదట; ప్రస్తుతం శాంతియుతంగా సోషలిజాన్ని సాధించవచ్చునన్న విశ్వాసాన్ని కలిగి వున్నప్పటికీ, మితవాద కమ్యూనిస్టు పార్టీకి ఇప్పటికీ విదేశాంపక్ష భక్తి విశ్వాసాలు వున్నవట. ఈ చెరువు లన్నింటికి అతీతంగా వుండగలిగేవి రెండు పార్టీల విలీనంతో ఏర్పడే సోషలిస్టు పార్టీ అట! ఇదీ ఈ సంయుక్త ప్రకటనలోని సారాంశం.

చీలికకు ముందు కావివ్వండి, తరువాత కావివ్వండి—ఏభిన్నమైన ప్రయోజనాలుగల శక్తులకు కాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తున్నది. కాని, కిందటి సంవత్సరం బరోడాలో జరిగిన పి. ఎస్. పి.

న్యూఢిల్లీ లేఖ

వార్తిక మహాసభ కాంగ్రెసు అధ్యుదయ శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని, అది దేశాన్ని సోషలిస్టు పథంలో తీసుకుపోగలదని, అందువల్ల దానితో పొత్తు కుదుర్చుకోవచ్చునని తీర్మానించింది.

కాగా, ఇప్పుడు కాంగ్రెసుకు గుణాధిపత్యం లభించిందని అనడంలో ఎన్నికలకు ముందు, ఎన్నికల సమయంలోను కొత్త కాంగ్రెసు వల్ల పి. ఎస్. పి. కి తగిలిన దెబ్బవల్ల దానికి కలిగిన బాధ వ్యక్తమౌతున్నది. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసుతో ఎన్నికల ఒప్పందం చేసుకోవాలన్న వుద్దేశంతో పి. ఎస్. పి. నాయకులు దానితో సంభాషణలకు దిగారు. కాని, అలాంటి ఒప్పందానికి అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ సమేమిరా అంగీకరించలేదు. కాగా, కాంగ్రెసుకు ఎన్నికలలో అంతగా అఖండ విజయం లభించిన తరువాత ఇక దానితో పొత్తుకోసం సంభాషణలు జరిపి ప్రయోజనంలేదని పి.ఎస్. పి. నాయకులు ఇప్పుడు తెలుసుకున్నారు.

ఎస్. ఎస్. పి. పరిస్థితి

తన స్థానపుకుడు డాక్టర్ లోహియా మరణానంతరం ఎస్.ఎస్.పి. కి సరైన నాయకుడు లేకుండా పోయాడు, నాయకత్వంకోసం ఈ పార్టీలో పోరాటం కొన్ని సంవత్సరాలపాటు సాగింది.

ఇంతకాలంగా ఏదో నాయకత్వం కొనసాగుతున్నది. చెడుకలిగిన తాతులను ఉద్ధరించాలని ఈ పార్టీ చేస్తున్న వినాదం వలింద లేకనదానికి మొన్నటి ఎన్నికలే తార్కాణం. ఈ పార్టీ ప్రజలలో ఏ వర్గాన్ని ప్రత్యేకంగా ఉత్తేజితం చేయలేక పోయింది. ఏ సమస్యపై నైనా ఆందోళన చేయడానికి ఎగిరి గంతువేసే ఈ పార్టీ ఏ సమస్యపై ఆందోళన చేయాలో, ఏ సమస్యపై అక్కరలేదో నిర్ణయించుకోలేకపోయింది. హియా హియాంనుంచి ఎస్.ఎస్.పి.వినాదం ఇందిరను తొలగించాలనే. కాగా, ఇప్పుడు ఎస్. ఎస్. పి. పి. ఎస్. పి తో కలవడానికి నిర్ణయించిందంటే, తన విధానాలు సత్ఫలితమివ్వలేదని అది భావిస్తున్నదని అనుకోవాలా?

ఈ కలయికకు తాను పూర్తిగా అనుకూలుడన్నభావాన్ని శ్రీ రాజ్‌నారాయణ్ ఇంకా కలిగించలేదు. రెండు పార్టీల విలీనం తరువాత తాను పూర్తిగా మైనారిటీలో వుండిపోతానని శ్రీ రాజ్‌నారాయణ్ భావించి వుంటాడు. ఇతడులేమాట వినడం అయినకు యిష్టం వుండదు. ఒక ప్రక్క సంయుక్త ప్రకటనను పత్రికలకు విడుదల చేస్తుండగానే, శ్రీ రాజ్‌నారాయణ్ అధికార పక్షపు పోటీగా విద్యార్థులతో వేరొక సభను జరుపుతున్నారు.

పోతే, పి. ఎస్. పి. పరిస్థితి కూడా గందరగోళంగానే వుంది. ఇది బీహార్, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో మిశ్రమ ప్రభుత్వాలలో చేరింది. యునైటెడ్ ఫ్రంట్‌లను ఈ సంయుక్త ప్రకటన విమర్శించింది. అందువల్ల, పి. ఎస్. పి. ఈ మిశ్రమ ప్రభుత్వాలనుంచి వెలికిరాక తప్పదు.

ఇక విదేశాంగ విధానం విషయంలో పి.ఎస్.పి.కి, ఎస్. ఎస్. పి.కి మధ్యనున్న విభేదాలు వున్నాయి. ఇండియా విభజనను ఎస్.ఎస్.పి. ఇంకా పూర్తిగా ఆమోదించడంలేదు. కాగా, పి.ఎస్.పి. ఇండియా విభజన పరిమృష్టమైన సమస్యగా పరిగణిస్తున్నది.

ఏమైనా, చీలివున్న ఇతరపార్టులు కూడా కలిసిపోవడానికి ఎస్. ఎస్. పి; పి. ఎస్. పి. ల విలీనీకరణ దోహదంచేస్తుంది అని పేరకు అది ప్రశంసించదగినదే. మార్క్సిస్టు పార్టీ మరికొంచెం వల్లమాలిన దోరణితో వ్యవహరిస్తే, రెండు కమ్యూనిస్టు పార్టీలు కలిసిపోవచ్చు. అలాగే అధికార కాంగ్రెసు కొంచెం చొరవచూపిస్తే, రెండు కాంగ్రెసు పార్టీలు విలీనం కావచ్చు. దేశంలో రాజకీయ పార్టీల సంఖ్య తగితే, అది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో దోహదకరం కాగలదు.

— కె. రంగస్వామి.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్, షేక్ ముజిబుర్‌రహమాన్ సంప్రతింపులు

బంగ్లాదేశ్ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనగలవని బ్రిటిష్ ఎం. పి. సూచన

న్యూఢిల్లి, జూలై 10— ప్రెసిడెంట్ యాహ్యాఖాన్, షేక్ ముజిబుర్‌రహమాన్ సంప్రతింపులద్వారానే బంగ్లాదేశ్ సమస్య పరిష్కారం కాగలదని ఇటీవల తూర్పు బెంగాల్, ఇండియాలో వి కరణార్థుల శిబిరాలను సందర్శించిన ఆర్థర్ బాటమ్లి (ఎం.పి.) పేర్కొన్నారు.

బి. బి. సి. టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తూర్పు బెంగాలును స్వతంత్రదేశంగా ప్రకటించాలనే సంకల్పం అవామీలీగ్‌కు లేదని ఆర్థర్ బాటమ్లి అన్నారు. ప్రజాస్వామ్య ఉద్యమాన్ని అణచడానికి జనరల్ యాహ్యాఖాన్ తూర్పు బెంగాల్‌కు సైన్యాన్ని పంపారని ఆయన అన్నారు.

శరణార్థుల పునరావాసానికి ఇండియా చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

శరణార్థుల సమస్య

పాకిస్తాన్‌పై ఈజిప్టు ఒత్తిడి తెస్తున్నదట

కయిరో, జూలై 10— తూర్పు బెంగాల్‌లో సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ కృషి చేస్తున్నట్టు కన్పిస్తున్నది.

నాలుగు రోజులలో రెండు పర్యాయాలు పాకిస్తాన్ రాయబారి ఈజిప్టు విదేశాంగ మంత్రితో సమాలోచనలు జరిపారు.

పాకిస్తాన్ రాయబారి ఇక్బాల్ అహ్మంద్ విన్న ఈజిప్ట్ విదేశాంగ శాఖ, ఉపవిదేశాంగమంత్రి అహ్మద్‌రియాద్‌ను కలుసుకొన్నారు.

శరణార్థులు తిరిగి తూర్పు బెంగాల్‌కు వెళ్ళడానికి కాను, మరికొన్ని అరబ్ దేశాలు కూడా కృషిచేయగలవని, పాకిస్తాన్‌కు అవసరమైన పత్తిని తీసుకురాగలమని ప్రెసిడెంట్ సాదత్ కడచిన వారంలో ఇండియా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చక్రుద్దీన్ అలీ అహ్మద్‌తో హామీ నిచ్చారు. కాగా అరేబియాతో కలసి ఈజిప్ట్ ఈ విషయంలో కృషిచేయవచ్చునని భావిస్తున్నారు.

ఇండియా ప్రభుత్వ నాయకులు సందర్శించిన దేశాలలో, వారి పర్యటన ప్రభావాన్ని అందనావేయడానికి కయిరోలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయానికి చెందిన అధికారి ఆదేశాలను సందర్శిస్తున్నట్లు తెలియవచ్చింది.

బంగాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం

ఇద్దరు పశ్చిమ జర్మన్ పార్లమెంటు సభ్యుల అభిప్రాయం

బాన్, జూలై 10— ప్రస్తుత పరిస్థితిలో కొద్దిమంది శరణార్థులు మాత్రమే తూర్పు బెంగాల్‌కు తిరిగి వెళ్లడానికి సముద్యతను వ్యక్తపరుస్తున్నారని ఇద్దరు పశ్చిమ జర్మన్ పార్లమెంటు సభ్యులు పేర్కొన్నారు.

డాక్టర్ రోల్ఫ్ మెనెకె, డాక్టర్ విగ్లెన్‌స్టీన్ ఇటీవల శరణార్థుల శిబిరాలను సందర్శించారు. ఇండియానుంచి శరణార్థులు తిరిగి తూర్పు బెంగాల్ వెళ్ళడానికి బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం సాధించవలసిన అవసరం వుందని వీరు అన్నారు.

బీహార్‌లో కొత్త కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మధ్య భేదాభిప్రాయాలు

పాట్నా, జూలై 10— బీహార్ శాసనసభలో ప్రతిపాదించిన రెండు గరిష్ఠ పరిమితి శాసనాల ఆమోదం విషయంలో ప్రోగ్రెసివ్ విధాయక్ దళ్‌లోని రెండు ప్రధాన భాగస్వాములైన కొత్త కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయి.

ఎక్కువ అన్నిటిపై పరిమితికి. మిగులు భూమిని ప్రభుత్వం తీసుకొనడానికి అధికారమిస్తూ అసలు భూకమతాల పరిమితి తక్కువ సవరణకు ఉద్దేశించిన బిల్లులను అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలోనే ఆమోదించడానికి త్వరపడరాదని కొత్త కాంగ్రెసు అభిప్రాయపడుతున్నది.

అయితే ఈ రెండు బిల్లులను ప్రస్తుత సంవత్సరంలోనే ఆమోదించాలని, అలా కానిపక్షంలో పి.వి.డి. ప్రభుత్వం పట్ల తమ పైఖరి పునఃపరిశీలించుకొనవలసి వుంటుందని కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది.

కుటుంబ నియంత్రణపై మూడు చిత్రాలకు ప్రథమ బహుమతి

న్యూఢిల్లి, జూలై 10— కుటుంబ నియంత్రణపై హిందీలోని "పరివార్" మరాఠీలోని "ధర్మకర్మ" బెంగాలీలోని "అనిక్స్ కదిఘుప్ కదిఘాస్" చిత్రం మొదటి బహుమతిని ఉమ్మడిగా పంచుకొన్నాయి.

1965 నుంచి 1969 వరకు కుటుంబ నియంత్రణపై వెలువడిన చిత్రాలలో ఉత్తమమైన వాటికి ఆరోగ్య, కుటుంబ నియంత్రణ మంత్రి శాఖ నేడు బహుమతులను ప్రకటించింది.

శ్రీ హోమి తరియార్‌ఖాన్ నాయకత్వం వహించిన 14 మంది సభ్యులు చేసిన సిఫారసుల ప్రాతిపదికపై బహుమతులు ఇచ్చారు.

ఉత్తమచిత్రానికి మొదటి బహుమతి 75 వేలు.

యు. పి. సి. సి. అధ్యక్షుడివి

శ్రీమతి రాజేంద్రకుమారి దాక్టర్ పాయ్ స్వీకారం

లక్నో, జూలై 10— ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడివిగా ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ (శ్రీమతి) రాజేంద్రకుమారి దాక్టర్ పాయ్ శ్రీకరించారు.

ఏడు సంవత్సరాలపాటు ఈ పదవిని నిర్వహించిన శ్రీ త్రిపాఠి ముఖ్యమంత్రిగా నిష్క్రమించడానికి ఈ పదవిని విడవాడారు.

శ్రీ త్రిపాఠి నియమించిన నలుగురు కార్యదర్శులు: శ్రీ జంగ్ దేవ్‌శరణ్ అర్వాల్, శ్రీ జైనారాయణసింగ్, శ్రీ అబాద్ ఇమామ్, శ్రీ బలదేవ్‌సింగ్ ఆర్యా కూడా పైదొంగాయి.

శరణార్థులు తిరిగి స్వస్థలాలకు చేరిక

వారిలో విశ్వాసం కలిగించే చర్యలు గైకొన్నప్పుడే సాధ్యమని ఆగాఖాన్ వివరణ

పారిస్, జూలై 10—

ఇండియాకు పారిపోయిన శరణార్థులు తిరిగి తూర్పుబెంగాల్‌కు రావడానికి వారిలో విశ్వాసం పునరుద్ధరణకు అవసరమైన కొత్త వాతావరణం సృష్టించాలని సమితి శరణార్థుల హైకమిషనర్ ప్రిన్స్ సద్రుద్దీన్ ఆగాఖాన్ పేర్కొన్నారు.

ఇండియాలో తలదాచుకుంటున్న లక్షలాది శరణార్థులు స్వేచ్ఛగా స్వస్థలాలకు తిరిగివచ్చడానికి సక్రమమైన వాతావరణాన్ని సృష్టించాలని ప్రిన్స్ సద్రుద్దీన్ ఆగాఖాన్ అన్నారు.

తూర్పు బెంగాల్‌లోని హిందూవులను గురించి పత్రికల వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబు చెబుతూ హిందూ, ముస్లిం వ్యత్యాసాన్ని తాను చూపించడం లేదని ఇండియా, పాకిస్తాన్‌లు పేర్కొన్నాయని అన్నారు.

మతకలహాలవల్ల నష్టపోయిన భారత ఉపఖండంలో తిరిగి మతపరమైన ఉద్రిక్తత ఎర్పడడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

శరణార్థుల సమస్యను ఆయన ప్రస్తావించి ఆధునిక చరిత్రలో మున్నెన్నడు ఇంత పెద్ద ఎత్తున ప్రజలు నిర్వాసితులు కాలేదని అన్నారు.

తూర్పు బెంగాల్‌లో పౌర పరిపాలన

జుల్. ఎ. భుట్టో సుముఖత

న్యూఢిల్లి, జూలై 10— సాధారణ పరిస్థితి పూర్తిగా పునరుద్ధరణకు తూర్పు బెంగాల్‌లో సాధ్యమైనంత త్వరలో పౌర పరిపాలన ఏర్పాటుచేయాలని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ చైర్మన్ జుల్. ఎ. భుట్టో కోరారు.

పెషావర్‌లో పత్రికల వారితో జుల్. ఎ. భుట్టో మాట్లాడుతూ తూర్పు బెంగాల్‌లో సాధారణ పరిస్థితి కొంతవరకు పునరుద్ధరించడం జరిగిందని అన్నారు.

పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో ఇతరుల జోక్యం అవాంఛనీయమని ఆయన అన్నారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

విమానాశ్రయాల నిర్వహణ సంస్థ ఏర్పాటుపై లోక్‌సభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 10— దేశంలో ఎనిమిది అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్వహణకు స్వతంత్ర ప్రతిపత్తిగల భారత అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్వహణ సంస్థను నెలకొల్పడానికి వీలుగా నేడు లోకసభలో పౌర విమానశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

సైన్యంలోకి చిన్న పిల్లల సమీకరణ

పాకిస్తాన్ సైనికాధికారుల చర్య

కృష్ణనగర్, జూలై 10— చిన్నపిల్లలను బలవంతంగా రిక్రూట్ చేసి, "రక్షకార్ బహినీ" పేరిట సైనిక దళాలను ఏర్పాటు పాకిస్తాన్ అధికారులు బంగ్లాదేశ్‌లో సమీకరిస్తున్నారు.

తమ పిల్లలను సైనికదళాలలోకి పంపడానికి విరాకరించితే ఆ కుటుంబాలకు చెందిన బాలికలను సైనిక శిబిరాలకు తీసుకొనిపోగలమని సైనిక అధికారులు బెదరిస్తున్నారు.

ఈ దౌర్యపల్ల అసంఖ్యాకంగా బాలురు, బాలికలు ఇండియా సరిహద్దు వైపుకు పారిపోయి వస్తున్నారు.

విజయవాడలో వెనుకబడిన తరగతులవారి సదస్సు

విజయవాడ, జూలై 10— ఇక్కడి సూర్యారావుపేటలోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయంలో 11 వ తేదీ ఉదయం పదిగంటలకు వెనుకబడిన తరగతులవారి సదస్సు జరుగుతుంది.

సాయంత్రం నాలుగుగంటలకు నిరుద్యోగులుగా వున్న విద్యావంతుల సదస్సు జరుగుతుంది.

ఈ రెండు సభలకు ప్రెసిడెంటు శ్రీ వి. సి. కేశవరావు అధ్యక్షతవహిస్తారు. డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు తదితర నాయకులు మాట్లాడతారని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తెలియచేశారు.

జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల కస్టోడియన్స్

న్యూఢిల్లీ, జూలై 10— సాధారణ బీమా కంపెనీల జాతీయకరణను వ్యతిరేకించిన కస్టోడియన్స్‌ను ఆ అధికారంలో వుంచరాదంటూ అఖిల భారత జీవిత బీమా సంస్థ ఉద్యోగుల సంఘం చేసిన సూచనను హోం మంత్రి శ్రీ చవాన్ త్రోసివుచ్చారు.

శ్రీ పి. గంగాదేవ్ అడిగిన ప్రశ్నకు ఆయన లోకసభలో సమాధానం చెబుతూ అలా అన్నారు.

సమస్యలపట్ల అతిధోరణి

ప్రజాస్వామ్యానికి హాని అని శ్రీ కె. కె. షా వివరణ

మద్రాసు, జూలై 10— ఏ సమస్యను అయినా అతిగా యోచించడం, అదేపనిగా వ్యాపృతిగా చేసుకొనడం ప్రజాస్వామ్యానికి వినాశకరం కాగలదని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా హెచ్చరించారు.

"ఇచ్చివుచ్చుకొనే సమస్య దోరణిపై ప్రజాస్వామ్య మనగలుగుతుంది' అని ఆయన నేడిక్కడ పార్లమెంటు, శాసనసభ సంస్కరణపై ఒక గోష్ఠిని ప

ఇండియాకు అమెరికా ఆయుధ సహాయం

1972 ఆర్థిక సంవత్సరంలో 3.75 కోట్లు
కేటాయింపు నిక్సన్ ప్రభుత్వ సంకల్పం

వాషింగ్టన్, జులై 10—

ఇండియాకు 1972 ఆర్థిక సంవత్సరంలో 3.75 కోట్ల రూపాయల మేరకు ఆయుధ సహాయం అందజేయాలని నిక్సన్ ప్రభుత్వం సంకల్పించింది.

నిన్న ఇక్కడ విడుదల చేసిన రహస్య సమాచారంలో ఇది వెల్లడైనది.

42 దేశాలకు మొత్తం 1810 కోట్ల రూపాయల మేరకు ఆయుధ సహాయం అందజేయాలని సంకల్పించారు

మామూలుగా అమెరికా విదేశాంగశాఖ ఈ అంశాలను రహస్యంగా వుంచుతుంది కాని, వాటిని తాను వెల్లడించగలనని డెమొక్రాటిక్ సెనెటర్ విలియమ్ ప్రాక్సిమైర్ బెదరింపడంతో ఈ అంశాలను నిన్న వెల్లడించారు.

ఈ గణాంకాల ప్రకారం ఇండియాకు 3.75 కోట్ల రూపాయలు, పాకిస్తాన్‌కు నాల్గు కోట్ల రూపాయలమేరకు ఆయుధ సహాయం చేయాలని నిక్సన్ ప్రభుత్వం సంకల్పించినట్టు అందులో వెల్లడైనది.

గ్రీక్ సైనిక ప్రభుత్వానికి 11.7 కోట్ల డాలర్ల మంజూరుచేసింది.

వియత్నాంకు 1971 ఆర్థిక సంవత్సరంలో 39.6 కోట్ల డాలర్ల మేరకు ఆయుధ సహాయం చేయగా 1972 ఆర్థిక సంవత్సరంలో 56.5 కోట్ల డాలర్ల మేరకు పెంచారు.

మహాకు రైలు పెట్టెల ప్రేల్చివేత

బంగ్లాదేశ్ విమోచన దళాల చర్య

కృష్ణనగర్, జులై 10— బంగ్లాదేశ్‌లోని ఖుష్టియా పట్టణం సమీపంలోని జగితి రైల్వే స్టేషన్ వద్ద విమోచన దళాలు నాటిన మందుగుండు ప్రేలి పైకికులు, పాడులు ప్రయాణంచేస్తున్న రైలులోని మూడు పెట్టెలుకూడా ధ్వంసమయ్యాయి.

పెక్కు మంది పాకిస్తాన్ సైనికులు గాయపడ్డారు.

పాకిస్తాన్‌కు చైనా చేయూత

పాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, జులై 10— పాకిస్తాన్ ఆంతరంగిక సమస్యం పరిష్కారంలో పూర్తిగా సహకరించగలనని చైనా పునరుద్ఘాటించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

చైనా వాణిజ్య ప్రతినిధివర్గం గిల్గిట్ వెళ్ళినప్పుడు ఈ నెల ఆరవతేదీన ప్రతినిధి వర్గం నాయకుడు అలా హామీ ఇచ్చినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

తూర్పు బెంగాల్‌కు చైనా, జపాన్‌లనుంచి బియ్యం

న్యూఢిల్లీ, జులై 10— తూర్పు బెంగాల్‌కు చైనా, జపాన్‌లు 10 వేల టన్నులకు పైగా బియ్యం సప్లయి చేశాయి.

ఈ విషయం ప్రకటిస్తూ నిన్న రేడియో పాకిస్తాన్, బియ్యంతో మూడునౌకలు బిల్నా రేవుకు చేరుకొన్నాయని తెలిపింది.

బంగ్లాదేశ్ సహాయ నిధికి మైసూరు విరాళం

బెంగుళూరు, జులై 10— బంగ్లాదేశ్ సహాయ నిధికి పది లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వాలని మైసూరు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయం మైసూరు గవర్నరు శ్రీ ధర్మవీర నిన్న ప్రకటించారు.

పట్టణ ఆస్తులపై గ్రేడెడ్ పన్నులు

తమిళనాడు ప్రభుత్వంచే బిల్లు ప్రతిపాదన

మద్రాసు, జులై 10— తక్కువ పట్టణ ఆస్తులు గలవారిని నష్టపరిచే ఆస్తుల పన్ను తప్పించుకుంటి మినహాయిస్తూ, గ్రేడులవారీగా లెవీ విధించే బిల్లును రాష్ట్ర శాసనసభలో వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎస్. జె. సాదిక్ పాషా నేడు ప్రతిపాదించారు.

ఈ బిల్లు ప్రకారం పట్టణాలలో ఒక అంతస్తు భవనాలను పన్నులనుంచి మినహాయిస్తారు.

ముఖ్యమంత్రి పదవికి కేంద్రమంత్రి హనుమంతయ్య తాపత్రయ పడడంలేదట

బెంగుళూరు, జులై 10— మైసూరు ముఖ్యమంత్రి పదవికి తానేమి ప్రాకులాడడం లేదని రైల్వేమంత్రి శ్రీ కె. హనుమంతయ్య నిన్న స్పష్టంగా చెప్పాడు.

కర్నాటక వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్ర రాజకీయాలకు తాను దూరంగా వుండడం సాధ్యంకాదని అన్నాడు.

ఇంగ్లీష్ ఆవశ్యకత : కేరళ గవర్నర్ ఉద్ఘాటన

తిరువేంద్రం, జులై 10 — ఇంగ్లీషు భాష అవశ్యకతను తగ్గిస్తూ ఆ భాషను విస్మరించినే యువరాజుకి భవిష్యత్తు వుండదని కేరళ గవర్నర్ శ్రీ విశ్వనాథన్ నిన్న వక్కాణించాడు

జిల్లాకలెక్టర్ల సమావేశానికి హైదరాబాద్‌లో గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని, రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిని, మరి కొందరు మంత్రులను ఫొటోలో చూడవచ్చు

రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో టాయిలెట్ సామాను

న్యూఢిల్లీ, జులై 9— భారత దేశంలో కెల్లా వేగంగా నడిచే "రాజధాని ఎక్స్‌ప్రెస్" రైలులో వచ్చే ఆగస్టునుంచి ప్రయాణీకుల కు టాయిలెట్ సామాను ఉచితంగా అందిస్తారని ఇక్కడి తెలియచేస్తోంది.

ప్రయాణీకులు తక్కువ సామానుతో సుఖంగా ప్రయాణించేందుకు వీలుగా వారికి లోగోలతో టూత్ పేస్టు, బ్రష్, సిప్పర్లు ఇస్తారు.

కంపార్టుమెంట్లను పరిశుభ్రంగా వుంచేందుకై ఫ్లాస్టిక్ పీపాలలో చల్లని పానీయం, ఫ్లాస్టిక్ కంటైనర్లలో భోజనంకూడా అందజేస్తారు.

"మత సంస్థల ఎత్తుగడల నిరోధానికి సెక్యులర్ శక్తులతో ఐక్యసంఘటన"

బంగ్లా సమస్య పట్ల జనసంఘ్ వైఖరిని ఖండిస్తూ ప్రధాని ఇందిర సూచన

న్యూఢిల్లీ, జులై 9—

బంగ్లాదేశ్ సమస్యను ఉపయోగించుకొని భారత సామాజిక వ్యవస్థనే విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న మత సంస్థల ఎత్తుగడలను నమ్ముచేసేందుకు సెక్యులర్ శక్తులతో ఐక్యసంఘటన ఏర్పడాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పిలుపు ఇచ్చారు.

మతతత్వ ధోరణులకు వ్యతిరేకంగా ఇక్కడ రెండురోజులుగా జరుగుతున్న పార్లమెంటేరియన్ల సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి పైమాటన చేశారు.

బంగ్లా సమస్యను సంకుచిత రాజకీయ ప్రయోజనాల కొసం వినియోగించుకొనేందుకు జనసంఘ్ ప్రయత్నిస్తున్నదని, ఇది విచారకరమని శ్రీమతి గాంధి అన్నారు.

అయితే తన ప్రయత్నాలలో జనసంఘ్ ఎప్పటి విజయం సాధించిందీ అమె చెప్పలేదు. కాని బంగ్లా సమస్య గురించి జనంలో అపోహలు సృష్టించేంతవరకు అది విజయం సాధించినదని ప్రధాని అన్నారు.

జనసంఘంతోగాని, మరొక పార్టితోగాని తనకు విరోధం ఏమీ లేదని, అయితే దేశాన్ని బలహీన పరచే ధోరణితో వ్యవహరించే సంస్థలు అవేవైనా వ్యతిరేకిస్తానని శ్రీమతి గాంధి స్పష్టంచేశారు

ఒక క్రమ పద్ధతిలో, ఉద్యమ రూపంలో పార్లమెంటు సభ్యులు సెక్యులర్ సంస్థలతో కలసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని అమె ఉద్బోధించారు.

బంగ్లాదేశ్ ఉద్యమానికి, భాషా, మత, సంస్కృతులకు సంబంధంలేదని అమె అన్నారు. తమ దేశ వ్యవహారాలను తామే తక్కు దిద్దుకోవాలన్న విశ్వజనీనమైన కోర్కెపై ఆధారపడిన ఉద్యమం అది అన్నారు. ప్రజల ప్రజాస్వామిక హక్కులను రక్షించుకొనేందుకు సాగుతున్న పోరాటం అని శ్రీమతి గాంధి అన్నారు.

బంగ్లా పరిణామాలకు పాకిస్తాన్ సైనిక నియంతృత్వానిదే పూర్తిబాధ్యత అని అమె అన్నారు.

ఇలాగే ఇక ముందు సాగితే అలాటి పరిణామాలే పాకిస్తాన్‌లోని ఇతర రాష్ట్రాలలో కూడా తలెత్తిరావడం భాయమని అమె చెప్పారు.

భారతదేశంలోని కొన్ని మత సంస్థలు బంగ్లా పరిణామాలను మతమనే రంగు అద్దాలతో చూస్తున్నాయని అమె అన్నారు.

నేటి సమావేశానికి కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజీత్ యాదవ్ అధ్యక్షత వహించారు.

ఆర్.ఎస్.ఎస్. జమియత్ ఇస్లామీ సంస్థలను నిషేధించాలని, జాతీయ సమైక్యతా మండలినుంచి జనసంఘాన్ని బహిష్కరించాలని కోరుతూ సమావేశం తీర్మానాలు ఆమోదించింది.

గ్రామస్థులపై సైనికుల అత్యాచారాలు

విచారణ జరపాలని మణిపూర్ అసెంబ్లీ స్పీకర్ విజ్ఞప్తి

ఇంఫాల్, జులై 10— ఇక్కడకు సుమారు వంద కిలోమీటర్ల దూరంలో మావ్ సబ్‌డివిజన్‌లోని సుజాత్వా నాగ గ్రామంలో సైనికులు అత్యాచారాలు జరిపారన్న ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని మణిపూర్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ సి. బొలార్జీత్ కోరారు.

శ్రీ లార్జీత్ ఆ గ్రామాన్ని ఇటీవల సందర్శించారు. జులై నాలుగవ తేదీన కొంతమంది సైనికులు సబ్ డివిజనల్ అధికారి ఎదుట సుమారు మూడు వందలమంది ప్రజలను కొట్టినట్టు, వారిలో 15 మంది తీవ్రంగా గాయపడినట్టు ఆయన ఆరోపించారు. వారిలో ఒకరు తదుపరి ఆసుపత్రిలో చనిపోయారు.

తిరుచ్చి జిల్లాలో వ్యవసాయ కళాశాల ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వ్యవసాయశాఖ శ్రీ ధర్మలింగం 10వ తేదీన అసెంబ్లీలో చేసినట్టు మద్రాసు వార్త.

ఆలిండియా రేడియోకు స్వతంత్ర ప్రతిపత్తి

పరిపాలనావ్యవస్థలో ఈ మేరకు మార్పులు చేయనున్నట్టు నందినీ సత్పతి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 10—

ఆలిండియా రేడియోకు ఆచరణాత్మకంగా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించేందుకు నిర్వహణలో మార్పులు తీసుకొని రావడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు కేంద్ర సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి నందిని సత్పతి నేడిక్కడ ప్రకటించారు.

ఆలిండియా రేడియో కార్యక్రమాల సిబ్బంది సంఘం వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆమె అలా అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఆలిండియా రేడియో త్వరగా అభివృద్ధి చెందిందని, అందువల్ల ఏర్పడిన సమస్యలు, ఎక్కువ తక్కువలను చక్కబరచడానికి, వ్యక్తిగత పర్యవేక్షణ క్రింద పాలన వ్యవస్థను సంతృప్తికరమైన స్థాయిలో ప్రభుత్వం సరికొల్పిందని ఆమె వివరించారు.

ఆలిండియా రేడియో తదితర సంస్థలు పార్లమెంటు స్పష్టీకరించిన జాతీయ విధానాలకు కట్టుబడి వుండాలని కూడా మంత్రి చెప్పారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సంగ్రామం సందర్భంలో ఆలిండియా రేడియో పాత్రను ఆమె ప్రశంసించారు.

అధికారులు, ఆర్థిక సంబంధమైన వ్యవహారాల పట్ల మాత్రమే పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదించినట్లు చెప్పారు.

ఆలిండియా రేడియో పరిపాలనలో వికేంద్రీకరణ విషయంపై కూడా కొన్ని ప్రతిపాదనలు పరిశీలనలో వున్నట్టు శ్రీమతి సత్పతి ప్రకటించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కె. అయ్యర్ మాట్లాడుతూ కడచిన పది సంవత్సరాలుగా మారు రూపంలో రాజకీయ శక్తులు సమాచారశాఖ విద్యుక్త ధర్మ నిర్వహణలో జోక్యం కలుగజేసుకొంటున్నాయని హెచ్చరించారు

ఇటువంటి రాజకీయ ప్రభావాల వల్ల ఏమాత్రం మెతకదనం చూపించినా "ఇప్పటికే వున్న దురదృష్టకరమైన పరిస్థితులు మరింత క్షీణించగలవు" అని కూడా శ్రీ అయ్యర్ హెచ్చరించారు.

జులై నెలాఖరులో శ్రీ సుబ్రహ్మణ్యం నామినేషన్ దాఖలు

మద్రాసు, జులై 9— కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కృష్ణగిరి లోకసభ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికలలో ఈ నెలాఖరులో నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చుననుకొంటున్నారు.

ఢిల్లీనుంచి నేడిక్కడకు వచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం ఎదాంతి కృష్ణగిరి జయలక్ష్మి వెడతారు.

ప్రతి సెకండుకు ఒక శరణార్థి రాక

న్యూఢిల్లీ, జులై 9— ప్రతి సెకండుకు ఒక శరణార్థి బొప్పున బంగ్లానుంచి సరిహద్దుదాటి పశ్చిమ బెంగాల్‌లోకి వస్తున్నారు.

కెనెడియన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం సభ్యులలో ఒకరైన జార్జెస్ లాచాప్పె ఈవిషయం వెల్లడించారు. 'మాదేశంలో ఇలాంటిది అనూహ్యం' అని ఆయన అన్నారు.

చైనా అడుగుజాడలలో పాక్ సైనికపాలకుల 'సాంస్కృతిక విప్లవం'

కృష్ణగిరి, జులై 9— తూర్పు బెంగాల్‌నుంచి బెంగాలీల సంస్కృతిని తుడిచిపెట్టే ఉద్దేశంతో, చైనాలో పీకింగ్ ప్రభుత్వం తలపెట్టిన సాంస్కృతిక విప్లవంలాంటి విప్లవాన్ని తూర్పు బెంగాల్ సైనిక పాలకులు నిర్వహించ నున్నట్టు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఇందుకు సైనిక పాలకులు ఇస్లామిక్ శక్తులను రెచ్చగొడుతున్నారు.

ఈ శక్తులు పశ్చిమ పాకిస్తాన్ ప్రజలలో ఒక భాగంగా వుంటూ, ఇస్లామిక్ సంస్కృతిని వ్యాప్తి చేసేందుకు ప్రత్యేక శిక్షణ పొందుతున్నాయి.

పాత కాంగ్రెసుకు మంచి భవిష్యత్తు

ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ ఆశాభావం

కొచ్చిన్, జులై 9— ప్రతిపక్ష కాంగ్రెస్ ఎక్కడా అధికారంలో లేకపోయినా పార్టికి మంచి భవిష్యత్తు వున్నదని పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ నేడిక్కడ అన్నారు.

"పార్టికి అధికారం లేకపోతే అసలు పార్టి లేదని అర్థంకాదు. పరిపాలనాధికారులకు సంబంధించినంతవరకు పార్టికి గ్రహణం పట్టిందని ఒప్పుకొంటాను" అని అన్నారు.

చిలీ భూకంపంలో 63 మంది దుర్మరణం

461 మంది గాయపడినట్టు ప్రభుత్వం ప్రకటన

శాంటియాగో, చిలీ, జులై 9—

మధ్య చిలీ ప్రాంతంలో నిన్న రాత్రి సంభవించిన తీవ్ర భూకంపంలో 63 మంది చనిపోయినట్టు, 461 మంది గాయపడినట్టు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

చిలీ ప్రధాన ఓడరేవు వాల్పరైసోలో ఈభూకంపానికి ఎక్కువ నష్టపడినట్టు తెలుస్తున్నది. ఆ రేవు పట్టణంలో 25 మంది చనిపోయారని, సుమారు మూడు వందలమంది గాయపడ్డారని సహాయ కార్యక్రమాల అధికారులు తెలియజేశారు.

కొండ చరియలు విరిగి పడడంవలన అనేక ప్రాంతాలతో సంబంధాలు తెగిపోవడంవల్ల, నష్టాల వివరాలు పూర్తిగా తెలియలేదు.

గత రాత్రి సంభవించిన భూకంపం అర్జెంటైనాలో కూడా వచ్చినట్టు తెలుస్తున్నది. అయితే పెద్ద నష్టాలు జరిగినట్టు వార్తలందలేదు.

దక్షిణ వియత్నాంలో ప్రభుత్వ సైనికనష్టాలు

15 వేలమంది వికలాంగులైనట్టు వియత్కాంగ్ ప్రకటన

టోక్యో, జులై 9— ఈ సంవత్సరం మొదటి అరు నెలలలోను దక్షిణ వియత్నాం కేంద్ర ప్రాంతంలో దాదాపు 15 వేల మంది శత్రు సైనికులను తుంపివేయడమో, గాయపరచడమో జరిగిందని వియత్కాంగ్ వార్తాసంస్థ తెలియజేసింది వీరిలో 417 మంది అమెరికన్లు, దాదాపు 30 మంది ఫిల్డు అధికారులు ఉన్నారని కూడా ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

ఆ కమంది అమెరికన్లతో సహా 980 మంది శత్రు సైనికులను బైదీలుగా పట్టుకొన్నట్టు కూడా ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

"చేనేత నిధులు ఇతర రంగాలకు మళ్ళింపు"

అఖిలభారత హాండ్‌లూమ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ కిశోర్ వెల్లడి

బెంగుళూరు, జులై 9—

చేనేత పరిశ్రమకు కేటాయించిన నిధులు కొన్ని సందర్భాలలో ఇతర రంగాలకు మళ్ళించినట్టు అఖిల భారత చేనేత మండలి అధ్యక్షుడు శ్రీ కిషోర్ నేడిక్కడ వెల్లడించారు.

చేనేత బోర్డు 33వ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

పేరురకం నూలును ఎక్కువ మొత్తాలలో సరసమైన దరలకు చేనేత పరిశ్రమకు అందించాలని శ్రీ కిషోర్ ప్రభుత్వాన్ని కోరారు.

రంగుదీరెల ఉత్పత్తి విషయం మరు మగ్గాలనుంచి రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

వస్త్రాల ఎగుమతులు బాగా పడిపోయినందున 1971 లో చేనేత రంగంలో 30 కోట్ల విలువగల నష్టం ఎగుమతి చేయాలన్న లక్ష్యం నెరవేరే అవకాశాలు లేవని కూడా ఆయన పేర్కొన్నారు.

అఖిలభారత చేనేత బోర్డును పటిష్టం సంస్థగా మార్చే అవకాశం వున్నదని ఆయన సూచించారు.

అన్ని రాష్ట్రాలకు ఒకే విధానం పనికిరాదు

కేరళ పి. ఎస్. పి. నాయకుల ప్రకటన

త్రివేంద్రం, జులై 9— కేరళలోని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని ప్రస్తుత ఐక్య సంఘటనలు పటిష్టం చేయాలని, రాష్ట్ర ప్రజల, పోరాటిస్తు శక్తుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వాన్ని కొనసాగడానికి అనుమతించాలని పి. ఎస్. పి. అభిప్రాయపడుతున్నదని రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ అట్టింగల్ గోపాలపిళ్ళే, కోశాధికారి శ్రీ పి. సి. థామస్ నేడిక్కడ చేసిన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

పరిస్థితులు రాష్ట్ర రాష్ట్రానికి భిన్నంగా వుంటాయి కాబట్టి, దేశమంతటికీ ఒకే విధానాన్ని మొండిగా అనుసరించడం ఆదరణీయం కాదని, సాధ్యంకాదని వారా ప్రకటనలో తెలియజేశారు.

ప్రభుత్వ సంస్థ డైరెక్టర్ పదవికి ఎం. పి. అర్హత

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జులై 9— పార్లమెంటు సభ్యుడుగావున్న వ్యక్తి జీతం తీసుకోకపోయినట్టయితే ప్రభుత్వ రంగం పరిశ్రమకు డైరెక్టర్‌గా వుండడానికి అర్హుడేనని కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోకసభలో చెప్పారు.

ప్రభుత్వ సంస్థల డైరెక్టర్ బోర్డులలో పనిచేసేందుకు సభ్యులకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శ్రీ కంతా నాయర్ ప్రవేశపెట్టిన బిల్లుపై చర్చలో జోక్యం చేసుకొంటూ మంత్రి పై విధంగా వివరించారు.

హైదరాబాద్‌లో ఆర్. టి. సి. ఉద్యోగులపై దౌర్జన్యం

హైదరాబాద్, జులై 10— మొన్న ఇక్కడ హుమాయత్‌నగర్ వద్ద కొందరు రౌడీలు ఆర్. టి. సి బస్సులు దెంపిన డ్రయివర్, కండక్టరు ఇద్దరిపై లారీలో దౌర్జన్యం జరిపినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామమోహనరావు ఒక ప్రకటన చేస్తూ నానాటికి పెరుగుతున్న అరాచకశక్తుల వల్ల పోలీసులు, మేనేజిమెంటు వహిస్తున్న ఉదాసీన వైఖరిని నిరసించారు.

ఉచిత ప్రాథమిక విద్యకు తమిళనాడు సంకల్పం

చతుర ప్రణాళికాంతానికి లక్ష్యం సాధించడానికి నిశ్చయించినదట

మద్రాసు, జులై 10—

చతుర్థ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో ప్రతి బాలునికి, బాలికకు (ఆరునుంచి 11 సంవత్సరాల వయస్సు) ఉచితంగా ప్రాథమిక విద్య గరపడానికి తమిళనాడు ప్రభుత్వం సంకల్పించింది.

ఈ మేరకు పూర్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో లక్ష 60 వేలమంది పిల్లలను చేర్చుకుంటారని రాష్ట్ర విద్యామంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఆ ప్రకటన ప్రకారం ఈ వయస్సుగల వారిలో నూటికి 94 మంది చదువులో వున్నారని వివరించింది.

1971–72 విద్యా సంవత్సరానికి బడ్జెట్ అందనాల గురించి చర్చిస్తూ యూనివర్శిటీ విద్యకు 6 కోట్ల 59 లక్షలు మాత్రమే కేటాయించినట్టు ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

రాష్ట్రంలో 31 వేల 882 ప్రాథమిక పాఠశాలలు, 2635 హైస్కూల్స్, 161 అర్ట్సు, సైన్సు కాలేజీలు, 35 పాలిటెక్నిక్స్, 12 ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయి.



"బంగ్లా సంపూర్ణ విముక్తి సాధించి తీరుతాము"

స్వాతంత్ర్య ప్రకటన మినహా మరొక పరిష్కారం లేదని 300 మంది లెజిస్లేటర్ల ప్రకటన

ముజిబ్‌నగర్, జులై 9—

బంగ్లాదేశ్ సంపూర్ణ విముక్తికై అకుంఠితమైన దీక్షతో పోరాటం కొనసాగించడానికే తాము నిర్ణయించుకున్నామని 300 మందికిపైగా ఎన్నికైన బంగ్లా ప్రజాప్రతినిధులు పునరుద్ఘాటించారు.

జాతీయ శాసనసభ రాష్ట్ర అసెంబ్లీలలోని అవామీ లీగ్ సభ్యులు ఈ నెల 6, 7 తేదీలలో బంగ్లాదేశ్‌లో ఒక బోట సమావేశమై పై నిర్ణయం తీసుకొన్నారు.

స్వాతంత్ర్య ప్రకటనకు మినహా ఎటి రాజకీయ పరిష్కారమూ సాధ్యపడదనికూడా వీరు స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్‌లో మూకుమ్మడి హత్యాకాండను నివారించేందుకు నిర్దిష్టమైన చర్యలతో ముందుకు రావలసిందిగా ఈ సమావేశం ప్రపంచంలోని ప్రజాస్వామిక దేశాలకు, విశ్వరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేశాయి.

అవామీలీగ్ నాయకుడు ముజిబుర్ రహమాన్‌ను, ఆయన కుటుంబాన్ని విడుదల చేసేటట్టు పశ్చిమ పాకిస్తానీ సైనిక ముఠాపై ఒత్తిడి తేవలసిందిగా కూడా అవామీలీగ్ నాయకులు సమితిని, అగ్ర రాజ్యాలను అర్థించారు.

"పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సప్లయిచేస్తున్నందుకు" సమావేశం ఖండిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

ఈ సమావేశంలో ప్రసంగించిన వారిలో బంగ్లా ప్రధాని శ్రీ తాజుద్దీన్ అహ్మద్, విదేశాంగమంత్రి శ్రీ శంకర్ ముస్తాక్ అహ్మద్‌లుకూడా వున్నారు. వీరుగాక అనేక మంది అవామీలీగ్ ముఖ్యులు కూడా హాజరైనారు.

మూడు సైనిక బోగీల ధ్వంసం

బంగ్లాలోని కుష్టియా పట్టణంలోని జగతి రైల్వే స్టేషన్ సమీపంలో విమోదన దళాలు పెట్టిన మందు పాతర మీదుగా పాకిస్తాన్ సైనిక సిబ్బందిని తీసుకువెడుతున్న రైలు ప్రయాణించగా మూడు బోగీలు ధ్వంసమైనాయి. అనేక మంది గాయపడ్డారని కుష్టియా (పశ్చిమ బెంగాల్)కు అందిన వార్తలు తెలిపాయి. ఈ ఘటన జులై 7వ తేదీన జరిగింది.

"1971 లో కాందిశీకులు"

ఫిల్మ్స్ డివిజన్ డాక్యుమెంటరీ

బొంబాయి, జులై 9— ఫిల్మ్స్ డివిజన్ నేడు "1971 లో కాందిశీకులు" అన్న డాక్యుమెంటరీని విడుదల చేసింది.

లక్షల సంఖ్యలో దేశంలోకివచ్చివడుతున్న కాందిశీకుల పునరావాసం ప్రభుత్వానికి ఎంత సమస్యగా తయారైనదీ ఈ చిత్రంలో చూడవచ్చు.

వజ్రకరూర్‌వద్ద త్రవ్వకాలలో దొరికిన 9.458-కేరట్ల బరువుగల వజ్రాన్ని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిశీలిస్తున్న దృశ్యం. ఈ వజ్రాన్ని కనుగొన్న కార్మికుడు శ్రీ కోట చిన్నయ్యకు రెండు వందల రూపాయల బహుమతి ఇవ్వబడింది. ముఖ్యమంత్రికి కుడివైపున అతడిని చూడవచ్చు

మాజీ అకాలీ మంత్రులపై అవినీతి ఆరోపణలు

విచారణ జరిపించాలని ప్రధానితో చర్చలలో పంజాబ్ పి.సి.సి. నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 9— అకాలీ మాజీ మంత్రులపై వచ్చిన నిర్దిష్టమైన ఆరోపణల గురించి విచారణ జరిపించాలని పంజాబ్ కొత్త కాంగ్రెస్ నాయకులు, పి. పి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ హన్సరాజ్ భగ్గా, రత్తన్ సింగ్, ఉత్రాన్ సింగ్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని కోరారు.

పంజాబ్ నాయకులు శ్రీయుతులు స్వర్ణ సింగ్, మీర్దా, శ్రీమతి నందినీసత్పతితోసహా ఇతర కేంద్ర మంత్రులను కూడా కలుసుకొని రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

పంజాబ్ శాసనమండలి రద్దు అయిన దృష్ట్యా శాసనసభలో అదనంగా 13 స్థానాలను పెంచాలని కూడా వీరు కోరారు.

హర్యానా విషయంలో ఈ అనవాయితీ వున్నదని వారు చెప్పారు.

పంజాబ్ నాయకులు తదుపరి ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శులైన శ్రీ చంద్రజిత్ యాదవ్, శంకర్‌దయాళ్ శర్మలను కూడా కలుసుకొని చర్చలు జరిపారు.

"పాత మంత్రులపై న్యాయ విచారణ"

చండీఘడ్, జులై 9— పంజాబ్‌లోని మాజీ మంత్రులందరిపైన వచ్చిన అవినీతి ఆరోపణలపై న్యాయవిచారణ జరిపితే మంచిదని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ సన్నిహితుడు డాక్టర్ భగత్‌సింగ్ అన్నాడు.

విలేకరులతో మాట్లాడుతూ, 1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పంజాబ్‌లో ఎన్నడూ అన్ని మంత్రివర్గాలపైన వచ్చిన అవినీతి ఆరోపణలపై ఇప్పుడు తలపెట్టిన విచారణ ఉండాలని శ్రీభగత్‌సింగ్ చెప్పారు.

శ్రీ భగత్‌సింగ్ బాదల్ మంత్రి వర్గం సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు.

రాష్ట్రంలో రాజకీయ జీవితాన్ని పరిశుద్ధం చేయడానికి గవర్నరు డాక్టర్ సి. సుబ్బారావే ప్రయత్నించాలని డాక్టర్ సింగ్ కోరారు. అయితే, పెద్ద ఎత్తున అధికారుల బదిలీలను ఆయన వ్యతిరేకించారు.

"అసెంబ్లీ ఎన్నికలలో మరొకరితో పొత్తులేదు"

స్థానికమైన సర్దుబాట్లకు పాతకాంగ్రెసు విముఖం కాదని ప్రధాన కార్యదర్శి ప్రకటన

కొట్టాయం, జులై 9—

1972 అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ ఏ ఇతర పార్టీతోను పొత్తు పెట్టుకోకుండా స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్ర వర్మ నేడిక్కడ ప్రకటించారు.

తరచిన లోకసభ ఎన్నికలలో ఇతర పార్టీలతో తమ పార్టీ ఎన్నికల పొత్తు "తాత్కాలికమైన సర్దుబాటు" మాత్రమేనని, శాశ్వతమైనది కాదని శ్రీ వర్మ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

అయినప్పటికీ 1972 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంతగా అవసరమైతే రాష్ట్రాల స్థాయిలో మాత్రమే స్థానిక సర్దుబాట్లు వుండగలవని శ్రీ వర్మ అన్నారు. "అంతేగాని ఏ పార్టీతోను ఎట్టి పొత్తు" వుండదని చెప్పాడు.

శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ పదవిగురించి వ్యాఖ్య

కేంద్ర మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్‌ను పశ్చిమ బెంగాల్ వ్యవహారాలచూసే ప్రత్యేక మంత్రిగా నియమించడం "చెడు సంప్రదాయం"గా శ్రీ వర్మ వర్ణించారు.

శ్రీ రాయ్‌కు, రాష్ట్ర గవర్నర్‌కు మధ్య అధికారాల విషయంలో స్పష్టమైన విభజన లేకపోతే ఘర్షణ తప్పకపోవచ్చునని శ్రీ వర్మ అన్నారు.

బంగ్లాదేశ్‌ను భారత ప్రభుత్వం వెంటనే గుర్తించాలని పార్టీ కోరికను ఆయన పునరుద్ఘాటించారు.

బ్రహ్మపుత్రకు వరద

షిల్లాంగ్, జులై 9— బ్రహ్మపుత్రా నదికి తిరిగి వరదలు వచ్చాయి. సిబ్సాగర్, లక్ష్మీపూర్ జిల్లాలలో పలుచు ప్రాంతాలు జలమయమయ్యాయి.

అయితే, నదీ నీటిమట్టం ప్రమాద స్థాయిని చేరలేదు.

పన్నులు చెల్లించని పంచాయతీ సభ్యులు

పెదకూరపాడు సర్పంచ్ సభ్యత్వం రద్దు కావచ్చునట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జులై 9— గుంటూరు జిల్లా పెదకూరపాడు గ్రామ మేజర్ పంచాయతీలో ఇంటి పన్ను బకాయిలు సకాలంలో చెల్లించనందుకు సర్పంచ్‌తోసహా అనుగుణ సభ్యులకు సభ్యత్వాలు రద్దుకాగలవని తెలుస్తున్నది.

ఇందులో కొందరు గడువుదాటిన తరువాత చెల్లించగా, కొందరు అసలు చెల్లించలేదట.

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ 1964 చట్టం 20వ సెక్షన్ క్రింద ఏ పంచాయతీ సభ్యుడైనా తమ ఇంటి పన్ను బకాయిలు డిమాండ్ నోటీసు అందిన తరువాత మూడు నెలలలోపు చెల్లించకపోతే అనర్హులుగా నిర్ణయించబడతారు.

గ్రామ సర్పంచ్ శ్రీ ఉన్నవసీతారామయ్య. ఉపసర్పంచ్ సయ్యద్ రజమియా. మరి పలువురు సభ్యులు తమ సభ్యత్వాలు కోలుపోగలరని భావిస్తున్నారు.

అయితే వారు తమ సభ్యత్వాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్య 13.

'ఇక సమాధానంకోసం ఎదురుచూడడం దండుగ'

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయిల పట్ల అమెరికా వైఖరిపై ఢిల్లీ పరిశీలకుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 9—

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయిలను కొనసాగించడం గురించి అమెరికానుంచి హేతుపూర్వకమైన వివరణకోసం వేచి వుండడం వ్యర్థమేనని భారతదేశం భావిస్తున్నది.

పాకిస్తాన్‌కు నౌకలలో ఎక్కించిన సైనిక పరికరాల విలువ విషయమై వివిధ రిపోర్టులలో వచ్చిన అంచనాలు కూడా పూర్తిగా నమ్మశక్యం కావని అని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

కొత్తగా సప్లయిలు పంపడంలేదని అమెరికన్ అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయిలు సాగుతూనే వున్నాయని వారు చెబుతున్నారు

రాజ్యాంగ సవరణకు ప్రయివేట్ బిల్లు

లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ జులై 9— రాజ్యాంగంలోని 368 నిబంధనను సవరించే అధికారం పార్లమెంటుకు కలగజేసే ప్రయివేట్ బిల్లును జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ నేడు లోకసభలో ప్రతిపాదించారు.

తీవ్రవాదుల పట్టివేతకు చర్యలు

కలకత్తా, జులై 9— పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో తీవ్ర వాదుల పట్టివేతకు జరుగుతున్న అంతరాష్ట్ర గాలింపు చర్యలలో పాల్గొన అధికారులకు శిక్షణనిచ్చే మిద్నాపూర్, బంకూరా, పురూలియా జిల్లాలకు సైనిక దళాలను పంపించినట్టు హోంశాఖ ప్రతినిధి చెప్పారు.

గాలింపు చర్యలలో పౌరులకు సర్వీసులను ఉపయోగించడంలో పూర్తి స్వేచ్ఛను ఆ మూడు జిల్లాల మేజిస్ట్రేట్లకు ఇచ్చినట్లు ఆ ప్రతినిధి విలేకరులకు తెలియజేశారు.

స్థానిక పోలీసులకు గాలింపు చర్యలలో తోడ్పడడానికి బీహార్, జార్ఖండ్, జల్పాయిగురి జిల్లాలకు లోగడే సైన్యాన్ని పంపించారు.

పోలీసు కాల్పులలో నక్సలైట్ మరణం

దక్షిణ కలకత్తాలో

కలకత్తా, జులై 9 — కలకత్తాలో పోలీసు వ్యాన్‌పైకి ఎవరో కాల్పులకు ప్రయత్నించినట్టు నేటి సాయంత్రం పోలీసులు కాల్పులు జరపగా నక్సలైట్ శ్రీ మృణాల్ భట్టాచార్య మరణించాడు.

అలిపూర్ సెంట్రల్ జైలులో లిడీకా పుస్తు శ్రీ భట్టాచార్యను అలిపూర్ కోర్టుకు తీసుకువెళుతూ వుండగా ఈ సంఘటన జరిగింది.

'భారత డైనమైట్స్'

హైదరాబాద్‌లో రాకెట్లు, మిసిలీల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జులై 9— హైదరాబాద్ వద్దవున్న "భారత డైనమైట్స్" కంపెనీ రాకెట్లను, మిసిలీలను ఉత్పత్తి చేస్తున్నదని, రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోకసభలో చెప్పాడు. మూడు కిలోమీటర్ల రేంజిగల టాంకు వ్యతిరేక రాకెట్లను మొదటగా ఉత్పత్తి చేస్తున్నట్టు ఆయన చెప్పాడు.

ఆ రాకెట్ల సామర్థ్యం గురించి కొంత మంది సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయగా, అవి సమర్థవంతంగా పని చేస్తున్నాయని శ్రీ శుక్లా హామీ ఇచ్చారు.

1970 లో రోడ్డు ప్రమాదాల్లో 10 వేలమంది మృతి

న్యూఢిల్లీ, జులై 9— 1970 లో దేశంలోని వివిధ చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలవల్ల 10 వేల మందికి పైగా మరణించారని, మరి 60 వేల మంది గాయపడ్డారని పంజాబ్ పోలీసు శాఖ జరిపిన సర్వే వెల్లడించింది.

ఈ రోడ్డు ప్రమాదాలవల్ల దేశానికి రు. 20 కోట్లు నష్టం వాటిల్లింది.

అదే సంవత్సరంలో రైలు ప్రమాదాలవల్ల 144 మంది తనిఖీగా 691 మంది గాయపడ్డారు. ఈప్రమాదాలలో రైల్వేలకు వచ్చిన నష్టం రు. 1.5 కోట్లు.

'ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలి'

గుంటూరు జిల్లా స్వతంత్ర యూత్ ఫోరమ్ సదస్సు తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, జులై 9— గుంటూరు జిల్లా స్వతంత్ర యూత్ ఫోరమ్ సదస్సు నేడిక్కడ జరిగింది. సదస్సుకు సుమారు నాలుగు వందలమంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీ మాలెంపాటి వెంకయ్యచౌదరి తిరిగి ప్రెసిడెంటుగా ఎన్నికయ్యారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలని సదస్సులో తీర్మానించారు.

వచ్చే ఆగస్టు నెలలో రాష్ట్ర విద్యార్థి సదస్సును గుంటూరులో జరపాలనికూడా నిర్ణయించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా శ్రీ వెంకయ్య చౌదరిని ఎన్నుకొన్నారు.

కొత్తగూడెంలో దుక్క ఇనుము ఫ్యాక్టరీ

స్థలపరిశీలనకు సమితి సంస్థ బృందం ఆగమనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జులై 10— కొత్తగూడెంలో దుక్క ఇనుము ఫ్యాక్టరీ స్థాపన పరిశీలించడానికి బయ్యారాన్న సమితి సంస్థ ప్రతినిధిబృందం మొన్న ఇక్కడకు వచ్చింది.

రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుశీల్ కుమార్, పాంకేతిక సలహాదారు శ్రీ పట్నాయక్, పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ జి. వి. ధర్మారెడ్డి గనులశాఖ అధికారి శ్రీ వి. రంగశాయి కూడా బృందంతో వచ్చారు.

ఈ బృందం కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంటును, కిన్నెరసాని రిజర్వాయరును పరిశీలించింది.

అయితే, బయ్యారంలో సక్సెస్ లైట్స్ బెడద అధికంగా వున్నందువల్ల ఆ ప్రాంతంలో ఇనుప గనులను పరిశీలించకుండా బృందం వెళ్ళిపోయింది.

హిమాచలప్రదేశ్ గవర్నర్ నాగార్జున సాగర్ సందర్శన

హైదరాబాద్, జులై 10— హిమాచల ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. చక్రవర్తి మొన్న శ్రీశైలమేరంగా ఇక్కడకు వచ్చి, డామును సందర్శించారు.

ప్రాజెక్టు నిర్మాణ దశలో తనకుకూడా ఈ ప్రాజెక్టులో సంబంధం వున్నందువల్ల ఈ రోజు ప్రాజెక్టు ఈ స్థితికి రావడం తనకు చాలా ఆనందంగా వున్నదని అన్నారు. సాయంత్రం ఆయన హైదరాబాద్ వెళ్ళారు.

మైసూరు గవర్నర్ శ్రీ ధర్మవీర జులై 8వ తేదీన మాట్లాడుతూ, పరిపాలనలో అవినీతిని నిర్మూలించడానికి తాను తీసికున్న చర్యలు కొంతవరకు సత్ఫలితాలను ఇస్తున్నట్టు తెలియజేశారు.

పాకిస్తాన్‌కు రష్యన్ సైనిక విడిభాగాల సప్లయి

మార్చి 25 తరువాతనే జరిగినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, జులై 9—

ఇటీవల పాకిస్తాన్‌కు సోవియెట్ యూనియన్ "తగినంత సంఖ్యలో మిలిటరీ సప్లయిలు-విడిభాగాలు-పంపిందని" తన వద్ద ఖచ్చితమైన సమాచారం వున్నదని, ఈ మొత్తాలు మార్చి 25 తరువాతనే పాకిస్తాన్‌కు చేరాయని కేంద్ర ప్రభుత్వ మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ ధనుప్రకాష్ సింగ్ నేడు వెల్లడించారు.

1970-71 సంవత్సరంలో పాకిస్తాన్‌కు బాగాలకు మధ్య తేడా" కొలవరానిదని అయుధాల సప్లయి చేయలేదని అన్నారు.

సోవియెట్ రాయబార కార్యాలయం చేసిన ప్రకటనను విస్తారిస్తూ శ్రీ సింగ్, "ఆయుధాలకు, వాటికి సంబంధించిన విడిభాగాలకు మధ్య తేడా" కొలవరానిదని అన్నారు.

సోవియెట్ యూనియన్ బంగ్లాదేశ్ సమస్యను పాకిస్తాన్ అంతరంగిక సమస్యగానే పరిగణిస్తున్నదని శ్రీ సింగ్ అన్నారు.

శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవాలయము

కొమురవెల్లి, జనగామ తాలూకా,

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియపరచిన పనులకు రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి ది 2-8-1971 వగలు 2-00 గంటల వరకు సీలువేసిన టెండరు ఎగిక్యూటివ్ ఆఫీసరు, శ్రీ మల్లికార్జున స్వామివారి దేవాలయము, కొమురవెల్లి వారిచే తీసికొనబడును. ఆ మరునాడు 3-8-1971 మధ్యాహ్నము గం. 12-30 వి.లకు హైదరాబాదు దేవాదాయశాఖ ఆఫీసులో శ్రీ డిప్యూటీ కమిషనర్ గారిచే టెండరుదారు లేదా వారిచే నియమితులైన ఏజంట్లు ఎదుట టెండర్లు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు డబ్బు చెల్లించి ది 2-8-1971 గం. 1-30 వి.లకు దేవస్థానము ఆఫీసు నుండి పొందవచ్చును. సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించవని టెండర్లు పరిశీలించబడవు.

ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను కారణం చూపకయే నిరాకరించు అధికారము శ్రీ డిప్యూటీ కమిషనర్ గారికి గలదు.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు		పనిచేయు కాలము	సెక్యూరిటీ డిపాజిటు	టెండరు షెడ్యూల్ ఖరీదు
1.	యజ్ఞశాల	7200/-	(3)	మూడుమాసములు	360/-	5.00
2.	వాహనశాల	4550/-	(3)	మూడుమాసములు	227.50	3.00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీ మల్లికార్జునస్వామివారి దేవాలయం,
కొమురవెల్లి.

పామర్రు గ్రామ పంచాయతీ, కృష్ణా జిల్లా

వేలము నోటీసు

ROC No: 294/71A2

కృష్ణా జిల్లా పామర్రు గ్రామ పంచాయతీ ఎరియాలోని యీ దిగువ సుదహరించిన చెరువులోని చేపలు ది. 1-7-70 నుండి 30-6-72 (2 సంవత్సరములు) లోపు పట్టుకొనుటకు హక్కు పామర్రు పంచాయతీ కార్యాలయమునందు పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని ది. 19-7-1971 వ తేదీ సోమవారము ఉదయం గం॥ 11-00ం నుండి బహిరంగ వేలము చేయబడును. పాటలలో పాల్గొనదలచినవారు ముందుగా ఈ ఆఫీసునందు తగిన ధరావతు చెల్లించి పాల్గొనవలయును.

2. పామర్రు పంచాయతీ ఏరియాలోని P. W. D. కార్యాలయ మరియు చెరువు గట్లమీద వర్షాధి 1971-72 సం॥లో కోసుకొని అనుభవించుటకుగాను ది 20-7-71వ తేదీ మంగళవారం ఉదయము గం. 10-30 ల నుండి బహిరంగ వేలము పాటలు జరుపబడును. పాటలు పంచాయతీవారి ఆమోదమునకు లోబడియుండును. పాట అయిన వెంటనే పాట మొత్తము చెల్లించవలెను. షరతులు, యితర వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవలెను.

పాట వివరములు — ది. 1-7-70 నుంచి 30-6-72 వరకు

1	నడ్డు చెరువు	ధరావతు	రు. 200-00
2	పద్మాకెర్రి చెరువు	"	200-00
3	రాళ్ళధరివారి చెరువు	"	200-00

పాట వివరములు — ది. 1-7-71 నుండి 30-6-72 వరకు

1. పీరభద్రయ్య. 2. వట్లవాటిగుంట. 3. ముసలవ్వగుంట. 4. మంగారిగుంట. 5. రెడ్డివాటిచెరువు. 6 వడ్డచెర్వు. 7. గొల్లవాటిగుంట. 8. నల్లగుంట మరియు 9. పాలవుచేరు గుంటలు చెరువులు, వదరు చెర్వు ఒక్కొక్కటికి ధరావతు రు. 25-00 చెల్లించవలెను.

(సం) యం. సుబ్రహ్మణ్యం,
స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ సర్కిల్ : నెల్లూరు

షార్టు టెండరు నోటీసు

కిందివి పాలు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు దిగువ పేర్కొనబడిన తారీఖులకు 19-7-1971 తేదీ మధ్యాహ్నం గం. 12.00 లకు బదులు కోరబడుచున్నవి. టెండర్లపై టెండరు "స్పెసిఫికేషన్ నెం..... గడువు..... స్పెసిఫికేషన్ డివాటిట్‌గా పై..... అని రా. 1. అతుపర్కరణనికి మరియు దరి ఎంపికకు సంబంధించి బోర్డు నరతులు అంగీకరించదగినవి" అని వ్రాయాలి. తిరిగి టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం. 3.00 లకు టెండరుదార్ల సమక్షమున లేదా వారిచే అధికారము పొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

స్పెసిఫికేషన్ నెంబరు	మెటీరియల్స్	కావలసిన మొత్తము	చేర్చవలసిన గమ్యస్థానము
1. Sr 2/71.72	కామన్ సాల్టు (తెల్లటి తెలుపు) అది నీటిలో కరిగిపోయునది ఇసుక మరియు ఇతర అపరిశుభ్రతము లేకుండా వుండాలి.	4000 సంచులు ఒక్కొక్కటి 75 కి.గ్రా. గ్రాములు	నెల్లూరు థర్మల్ స్టేషన్

నోటు:— (1) సాల్టు కంట్రాక్టరు యొక్క సంచులలోనే నెల్లూరు థర్మల్ స్టేషను వద్ద డెలివరీ చేయాలి మరియు అసిస్టెంటు ఇంజనీరు జనరల్ / నెల్లూరు థర్మల్ స్టేషన్‌వారు చూసిన ప్రదేశములో అన్‌లోడ్‌చేసి పేర్చిపెట్టవలయును.

(2) సాల్టు ఉపయోగము పూర్తి అయిన తర్వాత కంట్రాక్టరు తన కిత్తనార సంచులు అసిస్టెంట్ ఇంజనీర్ / జనరల్ / N.T.S నుండి తిరిగి తీసుకోవచ్చును.

(3) కొటేషన్‌తోపాటు లాంచరీ సాల్టు నమూనాలు వంపవలయును.

సప్లయిచేయుటకు షరతులు :

1. తెరచు తేదీనుంచి 120 రోజులపాటు ఆమోదిత తెరవిపుంటబడును.
2. రేట్లు రూపాయలలో తెలియపర్చవలయును. మరియు For డెసినేషన్‌కు తెలియ పర్చవలయును.
3. డెలివరీ : అసిస్టెంటు ఇంజనీరు/ జనరల్/ నెల్లూరు థర్మల్ స్టేషన్‌వారు ఎప్పుడు రోజుల కొకసారి తెలియపరచే ప్రోగ్రాం ప్రకారము సాల్టు నెల్లూరు థర్మల్ స్టేషనుకు సప్లయిచేయవలయును.
4. చెల్లింపు : నష్టపు మంచి కండిషన్‌లో చేరిన 30 రోజుల తర్వాత మరియు కన్‌సైనీచే నష్టపోయిచేయబడిన ఇన్‌వాయిస్ రూపీ కేటు కానీ జతపరచబడిన రూపీ కేటులో కంట్రాక్టరు బిల్లు చేరిన సమయ వలువలో 90 శాతము చెల్లింపబడును. వస్తువులు మంచి కండిషన్‌లో చేరిన తర్వాత మిగతా సొమ్ము 90 రోజులలోపు చెల్లింపబడును.
5. ఎర్నెస్టుమనీ డిపాజిట్ : ఎర్నెస్టు మనీ డిపాజిట్ క్రింద రు. 500/- లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొవూరు. నెల్లూరు జిల్లాలో చెల్లింపు అయ్యేలా డివిజనల్ ఇంజనీరు/అవరేషన్ అండ్ మెయింటెనెన్స్/నెల్లూరు థర్మల్ స్టేషన్ పేర డిమాండ్ డ్రాఫు తీసుకొని దాఖలు చేయాలి. ఎర్నెస్టు మనీ డిపాజిట్ జతపరచని టెండర్లు, తరువాత ఎర్నెస్టుమనీ డిపాజిట్ జతపరుస్తున్నట్టు వ్రాయని టెండరు తిరస్కరింపబడును
6. పెనాల్టీ : క్లాను (3) ప్రకారములేని డెలివరీలకు ప్రతి కన్‌సైన్‌మెంటుకు రు. 50/-లు పెనాల్టి విధించుటకు అవకాశమున్నది. అంతేకాక ఇతర మార్గముల ద్వారా సాల్టు తెచ్చుకున్నందువల్ల బోర్డుకు అయిన నష్టముకూడ వసూలుచేయబడును.

ఏ కారణము లేకుండానే కావలసిన మొత్తమును పెంచుటకుగాని లేదా తగ్గించుటకు గాని మరియు ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించే అధికారము దిగువ సంతకముదారు రిజర్వు చేసుకొని యున్నారు.

నెల్లూరు
టెలిఫోను నెం. 398
టెలిగ్రామ్సు : 'OPERATION'

(సం) వై. యస్. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఆపరేషన్ సర్కిల్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు,
పవేలేసు పేట, నెల్లూరు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

డా॥ టి. పీర్రాజుగారి హోమియో రక్షణలకు మాకు వ్రాయండి.

డా॥ టి. ఆంజనేయులు హోమియోపతి, భీమవరం, ప. గో జిల్లా.

ఏజెంట్లు కావలెను

కాలెండరు లేదిలు ఆర్డర్లు సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత సాహిత్యం కొరకు వ్రాయండి :

రాజస్థాన్ కాలెండర్స్, శివకాశి.

మంచి ఆదాయము

1972 క్యాలెండర్లకు ఆర్డరు సంపాదించి 40% కమిషన్ పొందండి, 250 అధునాతన డిజైనులు. వివరములకు :

Syndicate Calendars,
Post Box 173, Cochin 2.

ఏజెంట్లు కావలెను

1971 కాలెండర్లకు ఆర్డరు తేలికైన వరతులపై సంపాదించి మంచి మొత్తములో కమిషన్, బోనసు మరియు బహుమతులు పొందండి. వ్రాయండి

Jain Offset Printers,
P Box No. 20,
Sivakasi (Tamil Nadu)

ఫైనాన్షియల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నివ ప్రభుత్వోద్యోగులు మరియు ప్రైవేటు ఉద్యోగులకు వ్యక్తిగత సెక్యూరిటీపై రు. 1,000/- మరియు అదైన అప్పు ఇవ్వబడును. అప్పులు (వ్యవసాయ అప్పులు కాదు) ప్రధాన తన కాలపరిమితి మరియు వ్యాపారము/ఇండస్ట్రి సెక్యూరిటీ పైకూడా పొందవచ్చును. వివరములకు: శ్రీ శ్రీనివాస్ ఎడ్యాన్సర్ సేవింగ్స్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ Regd) బ్రాంచి ఆఫీసు: హెచ్. నెం. 28.17.12 పోస్టు ఆఫీసు వెనుక, అరండల్‌పేట, విజయవాడ-2 1971 జులై 7వ తేదీనుంచి 10 వ తేదీవరకు టైమింగులు ఉ॥ గం. 10.00 నుంచి సా॥ గం. 6.00 వరకు

కావలెను

త్వరితగతిని అభివృద్ధిచెందుతున్న సేవింగ్సు మరియు ఫైనాన్స్ కార్పొరేషను తన బ్రాంచిఆఫీసులో "ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు" ఉద్యోగమునకు బాగా కలిగివున్నారు.

జీతము: రు. 250/- మొత్తము

అర్హతలు: గ్రాడ్యుయేట్లు — వ్యాపారస్తులు, పారిశ్రామికులలో మంచి సంబంధాలు కలిగివుండాలి. చొరవగల అభ్యర్థులకు అధిక ప్రారంభ వేతనము ఇవ్వబడును. రిటైరు అయినవారు మరియు స్త్రీలు కూడా దరఖాస్తు చేయవచ్చు. వివరములకు సంప్రతించండి.

మేనేజింగ్ పార్టనరు
శ్రీ శ్రీనివాస్ ఎడ్యాన్సర్ సేవింగ్స్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (Regd).
బ్రాంచి: విజయవాడ, హెచ్. నెం. 28.17.12. అరండల్ పేట, పోస్టుఆఫీసువీధి, విజయవాడ-2
1971 జులై 7 నుంచి 10 వరకు టైమింగులు: ఉ॥ 10-00 నుంచి సా॥ 6-00 వరకు

టెండరు నోటీసు

అనంతవరం గ్రామ పంచాయతీ

తెనాలి తాలూకా అనంతవరం గ్రామ పంచాయతీలో ఈ క్రింది సామానులు సప్లయిచేయుటకుగాను 26.7.71 వ తేదీ సాయంత్రము 3 గం॥లకు సీలు టెండర్లు సరపంచాయతీ కార్యనిర్వహణాధికారిచే దాఖలు చేసికొనబడును. దాఖలైన టెండర్లు అదేరోజు సాయంత్రము 4 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ప్రతి టెండరులోను డిపాజిట్లు తప్పక చెల్లింపబడవలెను. మరిని వివరములు ఆఫీసు పేలందు తెలుసుకొనవచ్చును.

1) 1971-72 సం॥మునకు స్కూల్ బల్బులు సప్లయి చేయుట.
డిపాజిట్ రు. 35/-

2) 1971-72 సం॥మునకు స్కూల్ హోల్డర్లు సప్లయి చేయుట.
డిపాజిట్ ర

గిరిజనుల అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

కేంద్రాన్ని 52 కోట్ల సహాయం కోరినట్టు భద్రగిరి సభలో శ్రీ వెంగళరావు ప్రకటన

శ్రీకాకుళం, జులై 10— రానున్న పది సంవత్సరాలలో రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరచే నిమిత్తం బృహత్ పథకానికి 52 కోట్ల రూపాయలు ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రం కోరినట్టు హోం మంత్రి శ్రీ వెంగళరావు మొన్న ప్రకటించారు.

శ్రీకాకుళం జిల్లా భద్రగిరిలో గిరిజనులనుద్దేశించి ప్రసంగిస్తూ అలా అన్నారు.

గిరిజనుల అభివృద్ధికి విద్యా వైద్యశిబిరాలా వ్యవస్థనేటి ఎత్తకాలను ప్రభుత్వం ప్రారంభించింది. వాటిని సద్వినియోగ పరచుకొనాలని కూడా హితవు చెప్పారు.

అవసరమైతే ప్రణాళిక వ్యయంలో కొంత తగ్గించి అయినా గిరిజన సంక్షేమానికి మరికొన్ని పథకాలను ప్రారంభించగలమని హోం మంత్రి ప్రకటించారు.

పిల్లలను విద్యావంతులుగా చేయడానికి అధిక ప్రాధాన్యతనియవలసిందని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

కడచిన సంవత్సరం రాష్ట్రంలో ఖర్చు చేసిన రెండుకోట్ల రూపాయలతో శ్రీకాకుళం గిరిజనాభివృద్ధికి 45 లక్షలు వ్యయం చేసినట్టు ఇదికాక మామూలు పథకాలను కూడా అమలు పరచినట్టు తెలియజేశారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జి. శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ ఏ సహాయం కావలసివచ్చినా ప్రభుత్వాన్ని కోరవలసిందని, సంఘ విద్రోహుల మాయమాటలకు మోసపోవలదని గిరిజనులకు సలహా ఇచ్చారు.

రెండు లక్షల మంది గిరిజనులు గల విశాఖపట్టణం జిల్లాలో 8 గిరిజన బ్లాకులు వుండగా అంతే జనాభాగల శ్రీకాకుళం జిల్లా మూడు బ్లాకులు వున్నాయని, కనుక విధులను అధికంగా కేటాయించవలసిందని కోరారు.

ఈ సందర్భంలోనే వార్త మెంటు సభ్యుడు శ్రీ కె. నారాయణరావు మాట్లాడుతూ కడచిన రెండు సంవత్సరాలలో ఎజన్సీ ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని, ప్రజాసహకారంతో ఇంకా ఎంత అభివృద్ధిసైనా సాధించవచ్చునని పేర్కొన్నారు.

కాసనసభ్యుడు శ్రీ ప్రభాకరుద్రరాజు మాట్లాడుతూ గిరిజనులకు ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పడమే గాకుండా వారికి ఉద్యోగాలు ఇవ్వాలని సూచించారు.

తొలుత మంత్రి శ్రీ వెంగళరావు ప్రాథమిక పశువుల ఆసుపత్రి భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాన్ని 16 వేల రూపాయల వ్యయంతో నిర్మించారు

30 వేల రూపాయలు వ్యయంకాగల గిరిజన బాలికల హాస్టలుకు శంకుస్థాపన చేశారు.

గిరిజనులకు 37 జతల ఎద్దు నాగళ్లను బహూకరించారు

గొటివాడలో గిరిజనులు పాడి పశువులను కొనుక్కోవడానికి వీలుగా ఋణాలను ఇస్తారు. 40 జతల దీపాలు, 35 కంబళ్ళు కాకిలి గ్రామం గిరిజనులకు మంత్రి బహూకరించారు.

అనంతరం కుంబుంబ్రి బహిరంగసభలో ప్రసంగించారు.

అంతర్గాంలో కరీంనగర్ సహకార నూలుమిల్లుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేశారు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఏ. భగవంతరావు, పి. వి నరసింహారావులను కూడా ఫొటోలో చూడవచ్చు.

రాష్ట్రంలో నక్సలైట్ల అణుచివేత

విశాఖపట్నంలో హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటన

విశాఖపట్నం, జులై 10— రాష్ట్రంలో నక్సలైట్లను అణచివేశామని, వివిధ ప్రాంతాలలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడిందని హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడ చెప్పారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో నాల్గు రోజుల పర్యటన ముగించుకొని వచ్చిన తరువాత ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, పోలీసు దళం ఇక నుంచి ట్రాఫిక్ వంటి ప్రధాన సమస్యలపై తమ దృష్టిని కేంద్రీకరించగలదని చెప్పారు. విశాఖ, అనకాపల్లి పట్టణాలలో ట్రాఫిక్‌ను క్రమబద్ధం మాత్రమే చేయడానికి పోలీసులలాగ్గా పట్టడం చేయగలమని ఆయన చెప్పారు.

విశాఖపట్నం పోలీసు కంట్రోల్ రూమ్‌ను హైదరాబాద్‌వలె అధునిక పద్ధతులపై అభివృద్ధిచేయగలమని ఆయన చెప్పారు. అది 24 గంటలు పనిచేస్తుందని మంత్రి చెప్పారు.

24 గంటలు పీఠంలో తిరగడానికి రెండు పోలీసు పెట్రోల్ కార్లను విశాఖపట్టణానికి పంపగలమనికూడా మంత్రి చెప్పారు. పట్టణంలో ఏ ప్రాంతంనుంచి అయినా కంట్రోల్ రూమ్‌కు పిర్యాదు అందిన వెంటనే ఈ పెట్రోల్ కార్ల సహాయంతో పోలీసులు అక్కడకు వెళ్ళగలరని ఆయన వివరించారు. గస్తీతిరిగే కార్లకు వైర్‌లెస్‌సెట్స్ అమర్చగలమని ఆయన అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపు కి వచ్చింది. జిల్లాలో ఎక్కడ నక్సలైట్ కార్యకలాపాలను గురించి ఫిర్యాదు లేదని శ్రీ వెంగళరావు తెలియజేశారు.

ఇంకా పట్టుబడని పైలా వాసుదేవరావు, అరిగే సోయిలు వంటి నక్సలైట్ నాయకులు ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో లేరని, వారు బహుశా ఒరిస్సా సరిహద్దులో వుండవుండవచ్చునని ఆయన అన్నారు. తిరిగి ఉద్యమం ప్రారంభించడానికి వారు భయపడుతున్నారని మంత్రి చెప్పారు.

గిరిజనులు ఇప్పుడు నక్సలైట్స్‌తో సహకరించడం లేదని, ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలతో వారు పూర్తిగా సహకరిస్తున్నారని ఆయన అన్నారు.

గ్రామాల వర్గీకరణ, భూమి దాగుసేత కార్యక్రమం, ఆశ్రమ పాఠశాలలు గిరిజనులను ఆకర్షించాయని మంత్రి పేర్కొన్నారు.

శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడనుంచి విజయవాడ వెళ్ళారు.

శ్రీకాకుళం ఏజన్సీలో శ్రీ వెంగళరావు పర్యటన

శ్రీకాకుళం, జులై 10 — గిరిజన సంక్షేమంకోసం కృషి చేస్తున్న ప్రభుత్వంతో సహకరించవలసిందని హోం మంత్రి శ్రీ వెంగళరావు వజ్రపోల గిరిజనులను కోరారు.

భద్రగిరిలో అధికారులతో ఆయన చర్చలు జరిపారు.

రణస్థలం బ్లాకులో శాశ్వతపు పంచాయతీ నూతన కార్యాలయానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

గుడివాడ డివిజన్ రైస్ మిలర్స్ సంఘం

గుడివాడ, జులై 10 — ఇటీవల కృష్ణా జిల్లా గుడివాడ డివిజన్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం శ్రీ చిన్నమనేని కేశవరావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ లంబూరి గోపాలరావు ప్రవాస కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆయన ఇంతవరకు చేసిన సేవలను చాలమంది సభ్యులు కొనియాడారు.

వర్గీకృత ప్రకటన

కావలెను

హాస్టలుయందు ఉద్యోగము చేయుటకు (పురుషులు మాత్రమే) రావలెను. డైరెనింగు కొందని వారికి అయినను అవకాశము ఇవ్వబడును.

ఇట్లు
పి. శ్రీమన్నారాయణ
కళ్యాణపతి విద్యానికేతన్
గుడివాడ.

"మునిసిపల్ పన్నులు పూర్తిగా వసూలు కావడంలేదు"

దరాప్తు కమిటి చైర్మన్ నరసింహం ప్రకటన

నివేదికను వచ్చే నెలలో సమర్పించనున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, జులై 10—

రాష్ట్రంలోని మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడానికి తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు చేయడానికి ఎర్పాటైన ఉన్నతాధికార సంఘం ఆగస్టు నెలాఖరుకు నివేదికను సమర్పిస్తుందని సంఘ అధ్యక్షులు శ్రీ సి. నరసింహం నిన్న ఇక్కడ జరిగిన శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలోని మునిసిపల్ కమిషనర్ల, మునిసిపల్ చెయిర్మన్ల సమావేశంలో వెల్లడించారు

ఇప్పుడు మునిసిపల్ ప్రాంతాలలో పన్నులు పూర్తిగా వసూలు కావడంలేదని, 60, 65 శాతం మేరకు మాత్రం వసూలు అవుతున్నాయని, పన్నులను పూర్తిగా వసూలుచేయడానికి స్థానికులపై ఒత్తిడి చేసే అధికారాన్ని కమిషనర్లకు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం యోచించాలని ఆయన అన్నారు.

ఉన్నతాధికార సంఘం ప్రపంచంలోని వివిధ దేశాలలోని మునిసిపల్ సంస్థల పరిపాలనా వ్యవహారాలను, ఇతర రాష్ట్రాలలోని మునిసిపల్ సంస్థల పరిస్థితి పరిశీలించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఇంతకు ముందు జరిగిన సంఘ సమావేశంలో పరిశీలనకు వచ్చిన వివిధ ప్రతిపాదనలు, సూచనలను ఆయన ప్రస్తావించి, వాటిలో కొన్నిటి విషయంలో ఒక అభిప్రాయానికి వచ్చినప్పటికి వాటిని గురించి తుది నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు.

ఉన్నతాధికార సంఘ సమావేశంలో మునిసిపల్ కొమ్మిళ్ళ చైర్మన్లు, మునిసిపాలిటీల కమిషనర్లు తెలియచేసిన అభిప్రాయాలను వారు చేసే సూచనలను రికార్డుచేస్తున్నట్టు కమిటీ అధ్యక్షులు శ్రీ నరసింహం చెప్పారు.

కమిటీ సభ్యుల మనసులలో వున్న అభిప్రాయాలను ఇలవమనుస్తూ, చైర్మన్లు కమిషనర్లు సూచనలు చేయడం జరుగుతున్నదని ఇది హర్షదాయకమని అన్నారు.

ప్రతి మునిసిపాలిటీకి విద్యాసంస్థల నిర్వహణకు ప్రాతిపదిక వృద్ధిపై ప్రత్యేక గ్రాంటు ఏర్పాటుచేయాలని, మంచినీటి సరఫరా, డ్రైనేజి ఏర్పాట్లకు దుమ్ము లేవని రోడ్ల నిర్మాణానికి, మురికి పీటల నిర్మాణాన్ని పథకం అమలుకు ప్లాన్ డెవలప్‌మెంటు ఫండ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర స్థాయిలో అర్బన్ డెవలప్‌మెంటు బ్యాంకు ఏర్పాటు చేయాలని సూచిస్తూ ఉన్నతాధికార సంఘం కొన్ని ప్రతిపాదనలు చేస్తుందని శ్రీ నరసింహం తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో అర్బన్ డెవలప్‌మెంటు బ్యాంకు ఏర్పాటువల్ల మునిసిపాలిటీలకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఆయన వివరించారు.

మునిసిపాలిటీల అధీనంలో వున్న ఎలిమెంటరీ, హైస్కూళ్ళ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వానికి అప్పగించాలన్న ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని, అయితే ఈ స్కూళ్ళ నిర్వహణకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించడం అవసరమని ఆయన అన్నారు, పట్టణాలలో మంచినీటి సరఫరా ఏర్పాట్లు డ్రైనేజికి సంబంధించిన పథకాల అమలుకు పరిమితిగా రేటు బోర్డులు ఏర్పాటు చేయాలన్న నూతనను ఆయన ప్రస్తావించి, రెండింటికి కలిపి ఒకే సంయుక్త బోర్డు ఏర్పాటు చేయవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తూర్పు గోదావరిలోని కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం మునిసిపాలిటీలలో జరిగిన ఏర్పాటు గురించి పేర్కొన్నారు. ఆస్తిపన్ను పథకం గురించి ఎట్లణా నులలో ని పెక్కుమంది అద్దెరేట్లుపై పన్నులు విధించాలని సూచించారని కొద్దినుండిమాత్రం ఆస్తి విలువనుబట్టి పన్ను విధించడానికి అనుకూలత తెలిపినప్పటికి ఇళ్ళలో అద్దెకు వుండేవారిని బాధించేయంచే విషయం ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను కూడా పరిశీలనలోకి తీసుకోవాలని వారు కోరారన్నారు.

గత అయిదు సంవత్సరాలలో జీవన వ్యయ సూచి పెరుగుదలను పరిగణనలోకి తీసుకొని, దానిప్రకారం ఒక రేటును నిర్ణయించి, ఆస్తిపై పన్ను విధించాలన్నారు. ఈ రేటును మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయించాలన్నారు. యూనివర్శిటీతోసహా అన్ని కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో వున్న సర్క్యులర్‌గా

శ్రీకాకుళం జిల్లా స్థాయీ సంఘాల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, జులై 10— శ్రీకాకుళం జిలాపరిషత్ ఒకటి, 11 స్థాయీసంఘాలు ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ పుషోత్తమనాయుడు అధ్యక్షతన సమావేశమై ఎనిమిది అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించాయి

సమావేశానికి పరిషత్ చైర్మన్ శ్రీ జి. శ్రీరాములు నాయుడు కూడా హాజరైనారు.

మూరారపరీక్ష. పశువ్య పరిక్రమ. వనకు సంబంధిత కార్యక్రమాలపై సమీక్ష జరిగింది.

గిరిజనాభివృద్ధి పథకాలు. ఋణాలపై చర్చజరిగింది.

ఆయుదాలవసరాలపై ప్రయివేట్ ఇండస్ట్రియలిస్టులు, అక్షరాస్యులు మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పే విషయమై 11 వ స్థాయీసంఘం సమీక్ష జరిపింది.

15 వ తేదీకే సాగర్‌నీటి విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హుజూర్‌నగర్, జులై 10— నాగార్జున సాగర్ నీటిని ఈ నెల 15 వ తేదీకే వదలనున్నట్టు ఇంజనీర్లకు అందిన సమాచారం వలన తెలుస్తున్నది.

రైల్వే ఉద్యోగి రిటైర్ అయిన రోజునే బకాయిల చెలింపు

హైదరాబాద్, జులై 10— ఉద్యోగం నుంచి రిటైర్ అయిన రోజునే ఆ ఉద్యోగికి రావలసిన మొత్తాన్ని కూడా వెంటనే చెల్లించేసే ఉదాహరణ క్రింద దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ థామస్‌పీ మొన్నఇక్కడ లాలాగూడ వర్క్‌షాపు ఉద్యోగి శ్రీ ఒడ్డెర్డీ పాల్‌కు బకాయిలన్నీ ఇచ్చివేశారు.

శ్రీ పి. వి. రంగయ్యనాయుడు

హైదరాబాద్, జులై 10— శ్రీ పి. వి. రంగయ్యనాయుడు పోలీసు (క్రయిమ్) డిప్యూటీ కమిషనర్‌గా మొన్న పదవీ స్వీకారం చేశారు.

ఇప్పటివరకు ఈ స్థానంలో వున్న శ్రీ ఎస్. ఎస్. మూర్తి ఇక్కడ భారత ప్రభుత్వ సంస్థగా వున్న హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బదిలీ అయినారు.

గిద్దలూరులో విద్యాశాఖ అధికారికి వీడ్కోలు

గిద్దలూరు, జులై 10— స్థానిక స్కూళ్ళ పరీక్షల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. మాధ్యూస్ ఎదవీవిరమణ చేస్తున్న సందర్భంగా శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో ఆయన సన్మానోత్సవం సభ జరిగినది.

సభకు కళాశాల ప్రధానాచార్యులు శ్రీ పి ఇ. సుందరరావు అధ్యక్షత వహించారు. సర్వశ్రీ ఆర్. డి. పి. శర్మ, కె. తిరుపతి రెడ్డి, వై. రంగనాయకులు, బి. సుబ్రహ్మణ్యం, ఆర్. సత్యనారాయణ ప్రభృతులు శ్రీ మాధ్యూస్ విద్యాసేవలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

అప్పర్ ప్రయిమరీ స్కూలుకు చెందిన శ్రీ పి. సి. నారాయణ వందనసమర్పణం చేశారు.

శ్రీకాశవాణి

సోమవారంజులై-12

విజయవాడ

ఉ॥ 6.10 భక్తిరంజని 7.15 లలిత సంగీతం 7.45 సంగీత శిక్షణ మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు 12.00 వాద్యబృందం 12.30 ధర్మసందేహాలు 1.00 చిత్రతరంగిణి 2.01 నిరామ సంగీతం 2.10 పర్ హైస్కూల్స్ సా॥ 6.3. వేమూరి వసుధ: గానం 6.15 నాలవిహ్న 6.30 చిత్రతరంగిణి 7.15 పంట సీమలు 7.45 యువభారతి 9.15 ఉభయ కుశలోపరి 9.30 జానపద గేయాలు 9.45 రసమయి: సాహిత్య కార్యక్రమం 10.00 వేమూరి వసుధ: గాత్రం.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.40 గానమృత, 7.15 భక్తి సంగీతం, 7.30 సంస్కృత పాఠం, 7.45 సంకీర్తనం, 8.30 వి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం, మ॥ 1.00 చెర్నవ: గాత్రం, 2.00 లలిత సంగీతం. సా॥ 6.30 గ్రామసీమలు, 7.15 వ్యవసాయం, గృహ నిర్వహణ, 7.30 పి. చెల్లప్ప: గోటు వాద్యం, 8.00 లలిత సంగీతం: ఎం. బాలమురళీకృష్ణ, 8.15 న్యూస్‌రీల్, 8.45 చిత్రసీమ, 9.15 వికాస తరంగిణి, 10.00 పి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం.

హైదరాబాద్ - బి

ఉ॥ 6.10 భక్తి సంగీత్, 6.45 మీరా బిర్‌వాస్‌కర్, 7.15 యువవాణి మ॥ 2.00 లాల్ గిరిజీ: తబ్లా, 2.30 బహినోస్ కేలియే. సా॥ 5.30 యువవాణి 8.15 అప్టల్ హుప్టేస్, 9.00 ఫిల్మిగానే, 9.30 ఉర్దూలో కార్యక్రమం.

మద్రాసు — ఎ

ఉ॥ 6.05 ఇనిరయిలిలతనై తుదిప్పాడల్ గీత్, 6.45 తిమిళ్‌మనం, శ్రీ పాడగీత్, 7.00, 5.30 కె.ఆర్. శివానందంపిళ్ళై: నాదస్వరం, 7.30 మదురై సోమసుందరం: గాత్రం, 8.45, 12.00 చిత్రగానం, 9.15 సంగీతమంజరి మ॥ 12.35 పి.ఎస్.కోకిలం: గాత్రం, 2.30 జానమ్మా దేవిదీ: గాత్రం, సా॥ 6.45 చిత్రగానం, 8.00 సంస్కృత కార్యక్రమం 8.30 ఆంగ్ల ప్రసంగం, 9.30 సంగీతమంజరి: ద్వారం మంగతాయారు: వయోలిన్, 9.45 రాగం, తానం, పల్లవి: డి. కె జయరామన్: గాత్రం. 10.35 పి. ఎస్. కోకిలం: గాత్రం.

మద్రాసు — బి

ఉ॥ 6.50 మంగళధ్వని, 7.15 ఇళైక్కోలం: సమర్పణ: కె. సి. త్యాగరాజన్. సా॥ 6.30 వివంతురినిసరాత్రి — కథానిక రచన: ఎల్లోరా, 8.15 న్యూస్‌రీల్-బ్రోర్స్. 8.25 గీతమాలిక, 8.35 టుడే ఇన్ పార్లమెంట్, 9.15 స్పుట్‌నిక్.

తణుకు రోటరీ క్లబ్బు సేవలు

ప్రముఖుల ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, జులై 10— మొన్న స్థానిక రోటరీక్లబ్బుకు శ్రీ వి ఎస్ ఆర్. ఆంజనేయులు కొత్త అధ్యక్షులుగా నియమితులయారు.

ముఖ్యఅతిథిగా "ఆంధ్రజ్యోతి" చైర్మన్ శ్రీ కె. గోపాలరావు హాజరయి క్లబ్బు ఆవరణలో వి పిలిలపార్కు కరెంటుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కరెంటు ఏర్పాట్లకు కొత్త అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు నిధిని ఇచ్చారు.

మాజీ అధ్యక్షులు శ్రీ కె. వాసారావు స్వాగతం పలికారు. మాజీ అధ్యక్షులు పెత్రటరీ శ్రీ వి. శ్రీరాములు నివేదికను చదివారు.

శ్రీ గోపాలరావు తమ ప్రసంగంలో క్రితం సంవత్సరం క్లబ్బు చేసిన సేవలను ప్రశంసించి ఈ సంవత్సరం క్లబ్బు కొత్త అధ్యక్షుని అధ్యక్షతన మరింత ఎక్కువగా సేవచేయగలదన్ని ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

పాట ఉదయం ముఖ్యఅతిథి కొమ్మూరి చెర్నువద్ద ఎకరపుల ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఎస్. మృత్యుంజయరావు నిధిని వసూలు చేశారు. శ్రీ ఎం. సత్యనారాయణరావు దస్యవాదాలను తెలిపారు.

విజయవాడ రూరల్ లయన్సు సూతన కార్యనిర్వాహకవర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 10— విజయవాడ రూరల్ లయన్సుక్లబ్ నూతన సభ్యులు పదవీ స్వీకార సమావేశం ఈ నెల ఏడవ తేదీన హోటల్ పటాడీలో జరిగింది.

డాక్టరు పి. నరసింహారావు సమావేశంలో ముఖ్యఅతిథిగా వ్యవహరించారు.

శ్రీ కె. సీతారామస్వామి నూతన కార్యవర్గ సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించారు.

సమావేశానికి యూనియన్ బ్యాంకి ఏజంటు శ్రీ జి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి. రమేష్ కుమార్ స్వాగతం చెప్పారు.

1971—72 సంవత్సరానికి ఈ దిగువ కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ కె. రామారావు, బ్రదర్ జులియస్, డాక్టర్ బి. రామారావు.

కార్యదర్శి శ్రీ పి రమేష్ కుమార్, సహాయకార్యదర్శి శ్రీ పి. మోహనమూర్తి, కోశాధికారి శ్రీ బి. రాధాకృష్ణమూర్తి ప్రభృతులు.

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కమిటీ నిర్ణయాలు

విజయవాడ జులై 10— ఈ నెల ఒకటి, రెండు తేదీలలో ఇక్కడ జరిగిన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్‌యూనియన్స్ రాష్ట్ర కమిటీ సమావేశాలకు రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ పరిసా సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు రాష్ట్ర కమిటీ నివేదికను సమావేశానికి సమర్పిస్తూ ఇటీవల ప్రభుత్వోద్యోగులసమ్మె, తుంగభద్ర ఇండస్ట్రీస్, అముదాలవలస సుగర్ ఫ్యాక్టరీలలో కొనసాగిన కార్మికుల సమ్మెల గురించి వివరించారు.

రాష్ట్రంలో 56 రోజుల పాటు కొనసాగిన ప్రభుత్వోద్యోగుల సమ్మె పాల్గొన్న ఉద్యోగులు, కార్మికులు, సమైక్యతను సంపూర్ణంగా పాటించినందుకు వారిని అభినందిస్తూ సమావేశం ఒక తీర్మానం చేసింది. ధరల పెరుగుదల వల్ల ఆందోళన వ్యక్తం చేస్తూ తీర్మానం చేసింది.

నియ్యం కిలోఒకటికి 75 పైసలచొప్పున అమ్మేస్థాయిలు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న కొత్త పన్నుల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 18 వ తేదీన ప్రదర్శనలు జరపాలని సమావేశం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

జులై 25 వ తేదీన మోటారు కార్మికుల కార్మిక దినోత్సవం జరపాలని రాష్ట్ర మోటారువాణా కార్మికులసంఘం: సమాఖ్య చేసిన విజ్ఞప్తిని సమావేశం బలపర్చింది.

వెస్టిండీస్ ఒకటవతేదీనుంచి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కమిటీ తలపున ఒక మాసపత్రికను ప్రారంభించడానికి సమావేశం నిశ్చయించింది. కుటుంబ పెన్షన్ పథకం సంబంధాలన్నిటిని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరాలని కార్మికులకు సూచిస్తూ సమావేశం తీర్మానాలు చేసింది.

తెల్లబాడులో పాఠశాలకు ప్రారంభోత్సవం

తణుకు, జులై 10— ఒంగోలు జిల్లా తడుపాడు పంచాయతీ సమితికి చెందిన తెల్లబాడులో జిల్లా విద్యాధికారి శ్రీ టి వెంకటరెడ్డి మొన్న అప్పర్ ప్రయిమరీ స్కూలుకు పాఠశాలభవనాన్ని ప్రారంభించారు.

కార్యక్రమానికి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ డి. వి. రమణారెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ జి. వెంకటరెడ్డి, వి. డి. ఓ., పేక్ హుస్సేన్ ఉపన్యసించారు.

అదే రోజున పడమర గంగవరం క్రిస్టియన్ పాలెంలో ఏకోపాధ్యాయ పాఠశాలను జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ రమణారెడ్డి ప్రారంభించారు.

వాసాలతిప్ప మురుగుకాల్వ

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, జులై 10— ఇక్కడకు మూడుమైళ్ళలో గల వాసాలతిప్పలో చింతలపూడిలో ఈ సంవత్సరం ముదుగు కాల్వల బాగుసేత కార్యక్రమం కింద మరమ్మతులు చేసిన వాసాల తిప్ప ముదుగు కాల్వకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

12 మైళ్ళ ఆమ పర్లాంగు దాటగల ఈ డ్రైనేజ్‌కు నాలుగు లక్షల నలభై వేల రూపాయల వ్యయంతో సరమ్మతులు చేసి బాగు చేశారు.

మొత్తం పది వేల ఎకరాల వరినందుకు దీనివల్ల నీటిమునుపు బాధ లేకుండా పోయినది.

ఈ సందర్భంగా ఏర్పాటయిన బహిరంగ సభకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు.

సభలో శాసనసభ్యులు శ్రీ కె. ప్రభాకరరావు జిల్లాపరిషత్తు శ్రీఎల్. మూలకొండయ్య డైరెక్టు సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ హుస్సేన్ మొదలయినవారు ప్రసంగించారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ముదుగు కాల్వల బాగుసేత కార్యక్రమం రైతుల సహకారార్థం తలపెట్టారన, దీనివల్ల వచ్చే 30 సంవత్సరాలవరకు ముదుగు బెడద వుండదని, అందుచేత రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ కార్యక్రమంలో ఇవ్వవలసిన ప్రధానపాత్ర పనులను వెంటనే చెల్లించవలెనని కోరారు.

గీతాల సంకలనం

కవులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 10— సంకల్పకర్తలు శ్రీ శశాంక, శ్రీ పాలగుమ్మి విశ్వనాథం ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన లలితగీతాల సంకలనం ప్రచురింపజేయడానికి నిశ్చయమైంది. తరచు లలిత సంగీత కార్యక్రమాలలో పాడుకొనడానికి సంగీతపరమైన రచనా సౌలభ్యంగల గీతాలను మాత్రమే ఇందులో ప్రచురిస్తాం.

ఇదివరకే జనంలో బాగా ప్రచారమైన అనేకమంది ప్రసిద్ధ కవుల గీతాలతోపాటు సాధ్యమైనంత విడివిగా యువకవుల నవగీతాలను కూడా ఇందులో చేర్చవలెనని సంకల్పిస్తున్నాం.

రచయితలందరు తాము ప్రచురించిన గేయ సంకలనాలను, అటువంటివేమీ ప్రచురించనివారు తమ గీతాల ప్రతులను పంపి మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాం.

సంకలనంలో చేర్చవలసిన గీతాల తుది నిర్ణయం సంకలన కర్తలదే.

రచనలన్నీ "53 వి. సంజీవరెడ్డినగరం, హైదరాబాద్-28" చిరునామాకు వచ్చే నెల 30వ తేదీ లోపుగా చేరితే సంకలనంలో చేర్చడానికి వీలవుతుంది."

ఏలూరులో ఇన్‌కంటాక్స్ కమిషనరు ప్రసంగం

ఏలూరు, జులై 10— సర్పవరం గోదావరి పెడరేషన్ ఆఫ్ చాంబర్సు అఫ్ కామర్సు, ఇండస్ట్రీస్ కార్యాలయంలో ప్రెసిడెంటు శ్రీ ఎస్. రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌కమ్‌టాక్సు అడిషనల్ కమిషనర్ శ్రీ ఆర్. ఎస్. బోస్ ఇన్‌కంటాక్స్ అకౌంట్ కొత్తగా చేసిన మార్పులు, అపేక్షిత అర్హతలను వివరించారు.

అడిటరు శ్రీ డి. రమణారావు ఆయనకు మెమొరాండాన్ని సమర్పించారు.

స్థానిక ఇన్‌కంటాక్స్ ఆఫీసర్లు శ్రీయుతులు ఎం. మల్లికార్జునరావు, జి.గ్. రామదాసు, పలువురు ఇన్‌కంటాక్సు అడిటర్లు, పలువురు పెద్దలు హాజరయారు.

శ్రీ దాసు కె వెంకట్రామ శాస్త్రిగారి వందన సమర్పణం చేశారు.

పుస్తక సమీక్ష

నేటి "ఆదివారం అనుబంధం" III వ పేజీలో శ్రీ అడిగిన జానకిరామ్ సమీక్షించిన పుస్తకాల వివరాలను ఈ కింది విధంగా వదువుకోవలెనని పాఠకులకు మనవి.

1. మంటలూ మానవుడూ—వచన కవితా సంపుటి: రచన డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాద్, మద్రాస్ వెల: రు 2=50.

2. మూడో మీహురే—కవితా సంకలనం: రచన: సి. వి. కృష్ణారావు. ప్రచురణ: సృజన-వరంగల్-2. వెల: రు 1=00.

3. తృష్ణి — గేయ సంపుటి-సంకలన కర్త: కె. ఎస్. వి. నరసింహం: ప్రత్యూష సాహితీ ప్రచురణ-తిరుపతి: వెల:0=75 పై

4. వేకువ—సాహిత్య త్రైమాస సంచిక. ప్రారంభ సంచిక: సంపాదకుడు: కె. శివారె

శ్రీ సత్యసాయి టింబర్ & ఫర్నీచర్ వర్క్సు

పామర్రురోడ్. గుడివాడ (కృష్ణాజిల్లా)

మాచే 4-6-1971 న ప్రారంభించబడిన పై వ్యాపార సంస్థ నుండ అన్నిరకముల కలప, సైజులు, బాంబు సరసమైన ధరలకు సప్లయి చేయబడును.

ప్లయిఉడ్, సన్‌గ్లాస్, డెకొలాయ్, రోక్‌ఉడ్ సప్లయి మా ప్రత్యేకత. ఆర్డర్‌మీద అన్ని కొత్తరకముల ఫర్నీచర్ ఎంత పెద్ద మొత్తము నైనను సకాలములో సరమైన ధరలకు సప్లయిచేయబడును.

మీ గృహం అందంగా అలంకరించుకొనుటకు మీకు నచ్చిన నవీన మోడల్స్ ఫర్నీచర్‌కు ఈ రోజే ఆర్డర్సు చేయండి.

నిమ్మగడ్డ సత్యనారాయణరావు,
ప్రొప్రయిటర్.

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంటు ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ
మద్రాసు ఆటమిక్ పవర్ ప్రాజెక్టు

ప్రకటన నెం. 12/71 : వర్క్సు థార్డ్ ఎల్లిష్‌మెంటులో దిగువ ఉద్యోగముల కొరకు దరఖాస్తులు నిర్ణీత పారములో 16-8-71 నాటికి కోరబడుచున్నవి.

గ్రేడ్ మరియు గ్రేడ్	కనీస విద్యార్హతలు మరియు అనుభవము	ఆయా రంగంలో అనుభవము
I. (i) ఫోర్మన్ ఎలక్షన్ మిల్‌రైట్ (రు. 325-20-425-25-575)	ఎ) ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదవాలి. బి) గుర్తింపబడిన ఇనిస్టిట్యూట్ నుండి గ్రేడ్ సర్టిఫికేటు సి) స్పెసిఫిక్ ఫీల్డులో సూపర్‌వైజర్ కెపాసిటీలో అనుభవము	జిగ్స్, ఫిక్చర్స్ ఇతర ఎలక్షన్ అప్లికేషన్ కలిగివున్న ప్రొడక్షన్ టింగ్ కాంప్స్ కిలిస్సి ఫిట్టర్లు, ప్రెషర్ వెస్సల్స్, స్టోరేజీ టాంకులు వగైరాలైన పెద్దపైజు స్ట్రక్చరల్ ఫ్రేములు, కాలమ్స్, బీమ్స్, ప్రొపెస్ ఎక్విప్‌మెంట్ ఇనస్టలేషన్‌లో సూపర్‌వైజరీ కెపాసిటీలో రిపైనరీ లేదా కెమికల్ ప్లాంటు లేదా పవర్ పాంట్ (హ్యాక్లియర్ లేదా థర్మల్)లో పని చేసి వుండాలి వెల్డింగ్‌లో మంచి ఎరిడ్డానము. వ్రస్తుత రోజుల్లోవున్న వెల్డింగ్ టెక్నిక్ తెలిసిన వారికి ప్రాధాన్యత యివ్వబడును.
(ii) అసిస్టెంటు ఫోర్మన్ ఎలక్షన్ మిల్‌రైట్ (రు. 260-15-475)	(i) సూపర్‌వైజర్ కేటగిరీలో 10 సం॥ల అనుభవముతో కనిసం 16సం॥లు ఫోర్మన్‌గా మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా వున్న అభ్యర్థులు, సూపర్‌వైజరీ కేటగిరిలో 3 సం॥లుఅనుభవము. (ii) 6 సం॥లు సూపర్‌వైజరీ అనుభవములో 12 సం॥ అసిస్టెంటు ఫోర్మన్‌గా ఎస్.ఎస్.ఎల్.సి.తప్పినవారు 9 సం॥ అనుభవము లేదా 5 సంవత్సరముల అనుభవముతోఎస్.ఎస్.ఎల్.సి తప్పిన వారు	ఫ్రెషర్ వెసల్స్, హెవీఫ్యాబ్రికేటర్స్ మెషినరీ వగైరాలైన హెవీ ఎక్విప్‌మెంటుల అసెంబ్లి, ఇన్‌స్టలేషన్, ప్రెసిషన్ ఎలైన్‌మెంటులు అనుభవము. ఇన్‌స్టలేషన్ డ్రాయింగులు అర్థం చేసుకోగల్గాలి. దవదగల్గాలి అన్ని మెజరింగ్, వర్కింగ్ టూల్సులు తెలిసి వుండాలి రిపైనరీస్ థర్మల్, న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులో పై అనుభవమున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును
II. (i) గ్రేడ్స్‌మన్ 'బి' (మిల్‌రైట్ ఫిట్టర్లు) రు. 150-5-175-6-205 EB-7-240		
ii గ్రేడ్‌మన్ 'బి' (మిల్‌రైట్ ఫిట్టర్లు) (రు. 130-5-175)		
3 (1) గ్రేడ్‌మన్ 'బి' (రిగ్గర్లు) రు. 130-5-175	8 సం॥లు అనుభవముతో VIII నాండర్డు వ్యాప్ (డ్రిల్లా అనుభవమున్న వారిపట్ల ఆ స్థానాలలో సడలింపు లుండును.	60 టన్నులుగల పెద్దవి, పొడవైన స్ట్రక్చర్స్, వెసల్స్, టవర్స్, మ్యాచికెటెడ్ ఎక్విప్‌మెంటు, మెషిన్లు హాండ్లింగ్ చేయడంలో అనుభవము, విండెస్, హైడ్రోలిక్ జాక్స్ వగైరాలలో అన్ని రిగ్గింగ్ టూల్స్ తెలిసి వుండ... వివిధ బరువులకు తగిన ఫ్లోర్ రోప్‌లు, బాకిల్స్ ఎన్నుకొనుటలో పరిజ్ఞానము. అదే పనులలో రిఫైనరీస్, థర్మల్/న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
(ii) గ్రేడ్‌మన్ "బి" వెల్డర్లు (రు. 150-5-175-6-205 EB-7-240)	9 సం॥లు అనుభవముతో ఎస్. ఎస్ [illegible] నాండ 5 సం॥ [illegible] ఎస్.ఎస్.ఎల్.సి. పాసైన వారు	మాన్యువల్ ఆర్క్, ఆంగస్టన్ ఇన్‌సర్ట్ గ్యాస్ వెల్డింగ్ ఉపయోగించి ASME కోడ్ స్పెసిఫికేషన్లకు మైల్డ్ స్టీల్, అల్లాయ్ స్టీల్స్, అల్యూమినియం యొక్క అన్ని పొజిషన్లలో ఎక్స్‌రే క్వాలిటీ వెల్డింగ్‌లో అనుభవము. మోటారు జనరేటర్ టైపు, సెమీ ఆటోమాటిక్ టైపు వెల్డింగ్ మెషిన్లతో పూర్తి పరిచయము. అదే ఎలలో రిఫైనరీస్, థర్మల్/న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులు అయినచో ప్రాధాన్యత యివ్వబడును.

జీతములకు తోడు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఇతర అలవెన్సులు ఇవ్వబడును. పార్టు ఉద్యోగులకు ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు రాను పోను సెకండు క్లాసు ఛార్జీలు, ఇతర కేటగిరీ అభ్యర్థులకు III క్లాసు ఛార్జీలు తిరుగు ప్రయాణపు యివ్వబడును. సగము రేటీలు దాటుట చేయాలి.

పోర్టుకు ఉద్యోగము కొరకు క్రాస్ చేయబడిన పోస్టలు అర్హుడు. 1/-లతో (షెడ్యూల్డు కులము/జాతి అభ్యర్థులకు రు. 1.25) ఇతర కేటగిరీ అభ్యర్థులు. 2/-లతో (షెడ్యూల్డు కులములకు/జాతులకు 50 పై. మాత్రం) అకౌంట్స్ ఆఫీసరు మద్రాసు ఆటమిక్ పవర్ ప్రాజెక్టు వారి పేర తీసుకొని దరఖాస్తులతో ఇతి పర్చాలి (వాపసు యివ్వబడివు.)

పరీక్షా [illegible] మరియు ఇంటర్వ్యూలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు మద్రాసు అటమిక్ పవర్ ప్రాజెక్టు కలపక్కం పోస్టు, చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు వారి మండి పొందవచ్చును. పోస్టు ద్వారా తెప్పించుకోగోరువారు స్వంత చిరునామా కలిగి (23 సెం మి × 10 సెం. మీ.) నాంపు (35 పై) అంటించిన కవరు పంపుతూ ప్రకటన నెంబరు తెలియపర్చాలి. ఫారము, కొరకు అభ్యర్థిన పోస్టు ద్వారా జరగాలి. ప్రతి ఉద్యోగముకు విడివిడిగా దరఖాస్తులు పంపాలి.

davp 645 73) 71

క్రీడాభిరామం

ఇంగ్లండ్‌లో భారత జట్టు రెండవ విజయం

లైసెస్టర్ షైర్‌పై ఇన్నింగ్స్ తేడాతో గెలుపు

లీసెస్టర్, జులై 10— లైసెస్టర్ జట్టును నిన్న ఇన్నింగ్సు 50 పరుగుల తేడాతో ఓడించి ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు రెండవ విజయాన్ని సాధించింది.

నాలు సంవత్సరాల క్రితం భారత జట్టును లైసెస్టర్ జట్టు ఓడించింది. మొన్న సాయంత్రం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన లైసెస్టర్ జట్టు నిన్న భోజన విరామ సమయానికి 156 పరుగులు చేసి ఎనిమిది వికెట్లు కోల్పోయింది. తరువాత ఆట ప్రారంభించిన తరువాత మూడవ ఓవర్‌లోనే 168 పరుగులకు లైసెస్టర్ జట్టు ఔటయింది.

ఆటలో ప్రతి విభాగంలోను లైసెస్టర్ జట్టుపై భారతజట్టు తన అధిక్యత ప్రదర్శించింది.

ఈ పోటీలో వాడేకర్ పారమ్‌లోకి రావడం, గవాస్కర్ అద్భుతంగా బ్యాట్ చేయడంమాత్రమే కాకుండా చంద్రశేఖర్ ప్రదర్శనంలోని అత్యుత్తమ స్పిన్ బౌలర్స్‌లో ఒకరుగా తన స్థానాన్ని నిలబెట్టుకొన్నాడు.

మైసూర్ లెగ్‌స్పిన్నర్ చంద్రశేఖర్ లైసెస్టర్‌పై రెండు ఇన్నింగ్సులోను ప్రతిభావంతంగానే ఆడాడు.

మొదటి ఇన్నింగ్సులో 21.2 ఓవర్లకు 63 పరుగులుఇచ్చి అయిదు వికెట్లు నష్టపరిచాడు. రెండవ ఇన్నింగ్సులో 28 ఓవర్లకు 64 పరుగులిచ్చి ఆరు వికెట్లు నష్టపరిచాడు.

వెంకటరాఘవన్ బౌలింగ్ కూడాబాగుంది అతను మొదటి ఇన్నింగ్సులో 39 పరుగులకు రెండు వికెటు, రెండవ ఇన్నింగ్సులో 31 పరుగులకు మూడు వికెట్లు నష్టపరిచాడు.

నిన్న మధ్యాహ్నం భోజన విరామ సమయానికి ముందుగానే భారత జట్టు లైసెస్టర్ జట్టుపై ఇన్నింగ్సు 50 పరుగులతో విజయం సాధించింది.

తుది స్కోర్: లైసెస్టర్‌షైర్ మొదటి ఇన్నింగ్సు 198. రెండవ ఇన్నింగ్సు 168. భారత జట్టు మొదటి ఇన్నింగ్సు: ఏడు వికెట్ల నష్టానికి 416 పరుగులు.

లైసెస్టర్‌షైర్ రెండవ ఇన్నింగ్సు స్కోర్ వివరాలు:

డడ్లీస్టన్ బి. చంద్రశేఖర్	8
స్టీవ్ ఎల్‌బిడబ్ల్యు బి. చంద్రశేఖర్	22
బాల్డర్ స్టోన్ ఎల్‌బిడబ్ల్యు బి. వెంకటరాఘవన్	63
ఇన్మాన్ సి. పోల్కర్, బి. చంద్రశేఖర్	61
దేవిసన్ సి. గవాస్కర్, బి. చంద్రశేఖర్	0
టోల్చర్ట్ సి. వాడేకర్, బి. గవాస్కర్	30
బిర్కెన్‌షా సి.కృష్ణమూర్తి, బి. చంద్రశేఖర్	6
క్రాస్ సి కృష్ణమూర్తి బి. వెంకటరాఘవన్	0
మాథ్యూస్ నాటౌట్	1
పైన్సర్ సి. సబ్, బి. వెంకటరాఘవన్	6
ఎక్స్‌ట్రాలు	16
మొత్తం	168

లీడ్స్ పెస్టు

పాకిస్తాన్ జట్టుచే నాలుగు వికెట్లు నష్టానికి 208 పరుగులు

లీడ్స్, జులై 10— ఇంగ్లండ్, పాకిస్తాన్ జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో నిన్న ఆట ముగిసేసరికి పాకిస్తాన్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 208 పరుగులు చేశారు.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్సులో 316 పరుగులకే అంతా ఔటయ్యారు.

పాకిస్తాన్ జట్టులో మొదటి ఇన్నింగ్సులో 291 పరుగులు చేసిన జహీర్ అబ్బాస్, ముష్తాక్ అహమ్మద్‌లు రెండవ ఇన్నింగ్సులో మూడవ వికెట్ పార్టనర్‌షిప్‌లో 129 పరుగులు చేశారు.

ఇంకా మూడు రోజుల ఆట జరగవలసి వున్నందువల్ల ఆటలో ఎవరో ఒకరి గెలవు తథ్యమని భావిస్తున్నారు.

అఖిలభారత ఎల్. ఐ. సి ఉద్యోగుల చదరంగం పోటీలు

తిరువేంద్రం డివిజన్ షీల్డ్ కైవసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జులై 10— ఇక్కడ జరుగుతున్న భీమావంశ్థ ఉద్యోగుల అష్టమ అంతర్మండలం చదరంగం పోటీలలో తిరువేంద్రంకు చెందిన శ్రీ టి. వి. వి. వర్మ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొన్నారు.

బందరు ఎల్. ఐ. సి. ఉద్యోగుల క్లబ్బు ఆధ్వర్యంలో టౌన్ హాలులో ఈ పోటీలు జరుగుతున్నాయి.

తిరువేంద్రంకు చెందిన శ్రీ ఎన్. సురేంద్రనాథ్ అయిదున్నర పాయింట్లతో రన్నర్స్‌గా వచ్చారు.

శ్రీ వర్మకు అయిదు పాయింట్లు వచ్చినాయి.

డివిజనల్ షీల్డు తిరువేంద్రంకు లభించింది.

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రం డైరెక్టర్‌గా మొన్న పదవీస్వీకారం చేసిన శ్రీ వి. ఎస్. ఎస్. కాంఫర్

తెలుగులో మాట్లాడే తమిళనాడు ఎం. ఎల్. ఎ.

మద్రాసు, జులై 10— నిన్న తమిళనాడు శాసనసభలో స్వతంత్ర పార్టీ పక్షనేత శ్రీ వి. వెంకటస్వామి తెలుగులో మాట్లాడేసరికి సభా కార్యక్రమాలలో ఆ ప్రసంగాన్ని నమోదు చేయజాలమని స్పీకర్ హెచ్చరించారు.

ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులకు సమీపాన వున్న హోసూరు నియోజక వర్గంనుంచి ఎన్నికైన శ్రీ వెంకటస్వామి విద్యా పదుల్రక్రింద గ్రాంటుల మంజూరు పై తెలుగులో మాట్లాడారు.

తెలుగులో మాట్లాడినందువల్ల ఏర్పడగల చిక్కులను ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కలుగజేసుకొని వివరించారు.

శ్రీ వెంకట స్వామి ఇంగ్లీషులోగాని, తమిళంలోగాని సభవారి నుద్దేశించి ప్రసంగించవచ్చునని. అయితే తెలుగులో మాట్లాడాలనే పక్షంలో పట్టుపట్టినట్లయితే స్పీకర్‌కు ముందుగా కాపీ పంపించాలని ముఖ్యమంత్రి సూచించారు.

తెలుగులో మాట్లాడడం తన హక్కు అని, రూలింగ్ ఇవ్వాలని శ్రీ వెంకటస్వామి అడిగారు.

సభా నాయకుడు, విద్యా మంత్రి శ్రీ నెడుంజెళియన్ కలుగజేసుకొని తెలుగును వాడడానికి అభ్యంతరం ఏమీ లేదని, అయితే తరువాత స్పీకర్‌కు ప్రసంగం అనువాదం పంపించాలని సూచించారు.

అప్పుడు సభాధ్యక్ష స్థానంలో డి. ఎం. కె. సభ్యుడు వున్నారు.

తమిళంలోగాని, హిందీలోగాని ఇంగ్లీషులోగాని సభ్యుడు తన భావాలను తగినంతగా వ్యక్తం చేయలేకపోతే సభ్యుడు తన మాతృ భాషలో ప్రసంగించడానికి రూల్సు అనుమతిస్తాయని సభాధ్యక్షుడు రూలింగ్ ఇచ్చాడు. అయితే ప్రసంగం అనువాదం పంపాలని సూచించారు.

రూలింగ్ అనంతరం సభ్యుడు తన ప్రసంగాన్ని తెలుగులోనే కొనసాగించారు.

బంగ్లాదేశ్ సందర్శించిన విదేశ ప్రముఖులు

ముజిబ్‌నగర్, జులై 10— పశ్చిమ జర్మనీ స్టేట్ మంత్రి డాక్టరు ఎర్నెస్టు హైన్, బ్రిటిష్ లేబర్ పార్లమెంటు సభ్యుడు డాన్ స్టాన్‌హౌస్ ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం అధీనంలో వున్న ప్రాంతాలను సందర్శించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం అధీనంలో వున్న ప్రాంతాలను సందర్శించిన విదేశ ప్రముఖులు ఇంతవరకు వీరేనని విమోచన దళాల ప్రతినిధి 'తెలిపారు.

1970-71లో రైతులకు 417 లక్షల ఋణాలు

సస్యవిప్లవ సాధనకు ఇచ్చినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కాకినాడ, జులై 10—

రాష్ట్రంలో పంజాబ్‌లో మాదిరి వ్యవసాయోత్పత్తులను పెంచుడంద్వారా సస్యవిప్లవాన్ని సాధించడానికి 1970-71వ సంవత్సరంలో 417.47 లక్షల రూపాయలను రైతులకు ఋణ సహాయం చేయడం జరిగిందని రాష్ట్ర సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ హషీం ఆలీ మొన్న ఇక్కడ తెలియచేశారు.

ఏరియా అభివృద్ధి పథకాలక్రింద 5.64 లక్షల రూపాయలను స్వల్పకాలిక ఋణాలుగాను, 1.4 కోట్ల రూపాయలను మధ్యకాలిక ఋణాలుగాను (మీడియంలోన్స్) 38.15 లక్షల రూపాయలను దీర్ఘకాలిక ఋణాలుగాను పంపిణీచేయడం జరిగిందని ఆయన వివరించారు.

ఇకముందు స్వల్పకాలిక ఋణాలను ఫెర్టిలైజర్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని వాటిని సహకార మార్కెటింగ్ సంస్థల సమాఖ్యద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

సహకార గృహనిర్మాణ పథకాల గురించి శ్రీ హషీం ఆలీ ప్రస్తావించి ఈపథకాల అమలుకు రాష్ట్ర సహకారశాఖ, సహకార గృహనిర్మాణ సంస్థల సమాఖ్యద్వారా మూడుకోట్ల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ఇంతవరకు ఏటా మూడు లక్షల మొత్తం ఇవ్వడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ప్రతి తాలూకా కేంద్రంలోను ఒక కాలనీ నిర్మించాలన్న లక్ష్యంతోనే ఈ చర్య తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.

తాలూకా కేంద్రాలలో నిర్మించే ఇళ్ళ కాలనీల గురించి ఆయన వివరించారు. వీటిని స్వల్ప ఆదాయవారులకు ఇవ్వడం జరుగుతుందని శ్రీ హషీంఆలీ తెలిపారు.

గిరిజన యువకులకు కిరాయి కొనుగోలు పద్ధతిపై ఆటోరిక్షాలను ఇవ్వడం జరుగుతుందని, ఆటోరిక్షాలను పొందిన గిరిజన యువకులు 40 మాసాలలో ఆటో రిక్షాల ఖరీదు మొత్తాన్ని చెల్లించాలని, ఆ తర్వాత అవి వారి స్వంతమవుతాయని శ్రీ హషీం ఆలీ తెలిపారు కెన్నోక్రాఫ్ట్స్ కూడా ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొంటే వారికి కూడా తగు సహాయం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలోని 12 వేల ఎకరాల భూమి వంద సహకార వ్యవసాయ క్షేత్రాల సంస్థల అధీనంలో వున్నదని. ఈ సంస్థలవలన 10 వేల మందికి ప్రయోజనం చేకూరుతున్నదని ఆయన చెప్పారు.

స్వంతఇళ్ళు కొనని నిర్మించుకొనడానికి ఒక సహకార గృహనిర్మాణ సంస్థను ఏర్పాటు చేసుకోవలసిందని ప్రాథమిక జర్నలిస్టులకు శ్రీ హషీం ఆలీ సూచించారు.

సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ హషీం ఆలీ మొన్నఇక్కడ విలేకరులతో జరిపిన గోష్ఠిలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ రిజిస్ట్రార్లు శ్రీయుతులు జె. సుధాకరరావు, కె. కామేశ్వరశర్మ హెచ్. ఆర్. శేషగిరిరావు పాల్గొన్నారు.

విపణివీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 10—

వెండి 1 కిలోగ్రాము	565-00
10 గ్రాములు	5-70

కొబ్బరి రాయలు (1000)

విజయవాడలో	450-00
పాలకొల్లులో	430-00
అమలాపురంలో (చిన్నవి)	430-00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, జులై 10—

పేరుశనగపప్పు	142-00
పేరుశనగనూనె	370-00
పేరుశనగపిండి	35-00
ఆముదం నూనె	320-00

"పత్రికలలో గుత్తాధిపత్య ధోరణి అవాంఛనీయం"

అఖిల భారత పత్రికల సంఘం వార్షిక సమావేశంలో అధ్యక్షుడు నారాయణ్ ఉద్ఘాటన

బెంగుళూరు, జులై 10—

ప్రజాభిప్రాయం దెబ్బతిన కుండావుండాలి కనుక పత్రికలలో, ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేసే పత్రికలలో గుత్తాధిపత్యం అవాంఛనీయమని భారతీయ పత్రికల సంఘం అధ్యక్షుడు శ్రీ పి.వి. నారాయణ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఇటు ప్రాగ్ మెంటులోను, బయటకూడా దేశపత్రికల యాజమాన్యంపై విమర్శలు వస్తున్నాయని. మంత్రులు చేసే ప్రకటనలను బట్టిచూస్తే పత్రికల యాజమాన్యాన్ని పంచిపెట్టడానికి పట్టరీత్యా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు" విదితమవుతున్నదని కూడా శ్రీ నారాయణ్ చెప్పారు.

సంస్థ 32 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు.

"అయితే నిజానికి గుత్తాధిపత్యం అని పిలుస్తున్నంతగా అసలు పత్రికలలో గుత్తాధిపత్యం వున్నదా అన్నది ప్రశ్న.

"స్వేచ్ఛాయుతమైన, స్వతంత్రమైన పత్రికా రంగం పరిరక్షణకు ఈ సమాజంలో మేము ఎవరికి తలవంచం

"అయితే గుత్తాధిపత్యం అని విమర్శిస్తున్న వారు అసలు పత్రికలలో గుత్తాధిపత్యం వున్నదో లేదో ముందు తెలుసుకొనాలి"

ప్రెస్ కౌన్సిల్ నిర్ణయాలు తెలిసిన తరువాత, వాటిపై తూలంకషమైన చర్చ జరిగిన తరువాతగాని ప్రభుత్వం ఎట్టివర్క్ గైకొనబోదన్న ఆశాభావాన్ని శ్రీ నారాయణ్ వ్యక్తంచేశారు.

న్యూస్ ప్రింట్ సప్లయి కొరతవల చిక్కులు

కడచిన దశాబ్దంగా పత్రికలకు తగినంతగా న్యూస్ ప్రింట్ కోటా లభించనందువల్ల పత్రికలు ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు.

"సప్లయి తగినంత లేనందువల్ల వార్తా పత్రికల పరిక్రమ అభివృద్ధి ఆగిపోయిందో" అని సంఘం అధ్యక్షుడు శ్రీ నారాయణ్ విమర్శించారు.

పెరిగిపోతున్న పత్రికల పబ్లికేషన్‌కు అనుగుణంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొద్దికొద్దిగా న్యూస్‌ప్రింట్ సప్లయి చేస్తున్నందుకు అయన ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు.

న్యూస్‌ప్రింట్ కొనుగోలు. సంపాదన వ్యవహారాలను స్వతంత్రమైన సహకార సంఘానికి అప్పగించాలని, కొనుగోలు, సంపాదన వ్యవహారాలలో పత్రికలకు కొంత వ్యేచ్ఛ ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.

ధర్మతేజ కేసులో ప్రాసిక్యూషన్ వాదన

న్యూఢిల్లీ, జులై 10— ధర్మతేజ కేసు విచారణ నిన్నఇక్కడి జిల్లాకోర్టులో తిరిగి ప్రారంభమైనప్పుడు ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ ఆర్. ఎల్. మెహతా ఏ పరిస్థితులలో జయంతి షిప్పింగ్ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదీ వివరించారు.

కంపెనీ వ్యవహారాలపైన అప్పటి కంపెనీ డైరెక్టర్ ధర్మతేజపైన 1965-66 లో రవాణా మంత్రిత్వ శాఖకు అనేక ఫిర్యాదులు వచ్చాయని ఆయన చెప్పారు.

ఈ ఫిర్యాదులపై విచారణ జరపడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని, అయినప్పటికీ, కంపెనీనుంచి గాని, ధర్మతేజ నుంచి తగిన సహకారం లభించలేదని ప్రాసిక్యూషన్ న్యాయవాది చెప్పారు.

ఇదిలావుండగా కంపెనీ ఆర్థిక పరిస్థితి క్షీణించసాగిందని, అప్పులు పెరగసాగాయని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ధర్మతేజ న్యాయవాది శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి తోక్యం కలిగించుకొని. కమిటీ నివేదికనుగాని, కమిటీలోని కొంతమంది సభ్యుల వేదికగాని ప్రాసిక్యూషన్ సమర్పించాలని సూచించారు.

కంపెనీపై ఫిర్యాదులు చేసిన వ్యక్తులు, పార్టీల పేర్లు తెలియజేయాలని కూడా ఆయన కోరారు.

25 వేల మంది బంగ్లాదేశ్ తేయాకు తోట కార్మికుల వలస

కరీంగంజ్, జులై 10— బంగ్లాదేశ్‌లోని తేయాకు తోటలలో పనిచేసే 25,000 మంది కార్మికులు ఇండియా వచ్చారు.

ఎక్కువ పాకిస్తాన్ సైనికుల అత్యాచారాల దృష్ట్యా వీరు ఇండియా వచ్చారు.

కలరా డ్రాప్స్‌తో నిరోధించండి కలరాను



అందరి కెమిస్టులవద్ద లభించును.

తయారీదారులు:
హైదరాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్;
అజామాబాద్ — హైదరాబాద్.

A. A.



విజయవాడ-పూర్ణశ్రీ (A. C. 70 mm) * విశాఖపట్టణం-మనోరమ (డీలక్సు) * గుంటూరు-శ్రీ విజయలక్ష్మి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-2
Editor : Narla Venkateswara Rao